AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 158 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, గురువారం 17-07-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




నిన్నటి తరం ఆయుధాలతో నేడు విజయం సాధించలేం.. ఆపరేషన్ సిందూర్‌పై సీడీఎస్ చౌహాన్ సంచలన వ్యాఖ్యలు



ఢిల్లీలో చంద్రబాబు, రేవంత్ రెడ్డి కీలక సమావేశం

## కాలం ఎంత విచిత్రమైనదో చూశారా పిఠాపురం పీఠాధిపతి పవన్ కల్యాణ్ గారూ!



- పవన్ కల్యాణ్ పై యాంకర్ శ్యామల విమర్శలు
- సొంత పార్టీకి చెందిన మహిళా నేతకు ఎందుకు న్యాయం చేయలేకపోయారని ప్రశ్న
- జగన్ పై పూనకాలు వచ్చినట్టు ఊగిపోయేవారు కదా అంటూ ట్వీట్ మిగతా 2లో

'నైపుణ్యం పోర్టల్' ను సెప్టెంబర్ 1న ప్రారంభించేందుకు చర్యలు చేపట్టండి: నారా లోకేశ్

ఉండవల్లి నివాసంలో నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారులతో నారా లోకేశ్ మంత్రి సమీక్ష

ఓంక్యాప్ ద్వారా యువతకు విదేశాల్లో అవకాశాలు కల్పించాలని సూచన

కర్ణాటకలో ఏరోస్పేస్ ఇండస్ట్రీస్ కోసం భూసేకరణ

తీవ్రంగా వ్యతిరేకించిన రైతులు

భూసేకరణ ప్రక్రియ ఉపసంహరించుకున్న సిద్ధరామయ్య సర్కారు

## ఉద్యోగాల కల్పనే లక్ష్యం

యువత, పరిశ్రమలను అనుసంధానించేలా 'నైపుణ్యం పోర్టల్'

తమ వద్ద అనుకూలమైన పాలసీ ఉంది

ఏపీకి రావాలంటూ ఏరోస్పేస్ ఇండస్ట్రీకి ఆహ్వానం



యువత, పరిశ్రమలను అనుసంధానించేలా కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న 'నైపుణ్యం పోర్టల్' ను ఆగష్టు నాటికి పూర్తిచేసి సెప్టెంబర్ 1న ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని విద్య, మిగతా 2లో

## బనకచర్ల ప్రాజెక్టుపై సోమవారం లోపు కమిటీ ఏర్పాటు




- ఢిల్లీలో తెలుగు రాష్ట్రాల సీఎంల కీలక సమావేశం
- హాజరైన చంద్రబాబు, రేవంత్ రెడ్డి, ఇరు రాష్ట్రాల నీటిపారుదల శాఖ మంత్రులు
- సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన నిమ్మల రామానాయుడు మిగతా 2లో

## 'ఎలాంటి ఆంక్షలనైనా ఎదుర్కొంటాం'.. ట్రంప్ హెచ్చరికలపై రష్యా ధీమా!



అదనపు ఆంక్షలను ఎదుర్కొనేందుకు తాము సన్నద్ధంగా ఉన్నట్లు వెల్లడించింది

ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు 50 రోజుల్లోపు ఒప్పందం కుదుర్చుకోకపోతే పెద్దఎత్తున టారిఫ్‌లు విధిస్తానంటూ రష్యాను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే. అయితే, ఈ హెచ్చరికలను రష్యా కొట్టిపారేసింది. అదనపు ఆంక్షలను ఎదుర్కొనేందుకు తాము సన్నద్ధంగా ఉన్నట్లు వెల్లడించింది. "రష్యాపై ఇప్పటికే పెద్దఎత్తున ఆంక్షలు మిగతా 2లో

## రష్యాతో వ్యాపారం చేస్తే భారత్‌పై 100 శాతం సుంకం: నాటో హెచ్చరికలు



ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ఆపేందుకు రష్యాను ఆర్థికంగా దెబ్బతీసేలా అమెరికా ప్రయత్నిస్తుంది.

ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ఆపేందుకు రష్యా ను ఆర్థికంగా దెబ్బతీసేలా అమెరికా ప్రయత్నిస్తుంది. అందులోభాగంగా మిగతా 2లో

## దసరా నాటికి ఉప్పల్ ఫ్లైఓవర్ పూరి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి

కృష్ణా జలాలను చంద్రబాబు, జగన్ అక్రమంగా తరలించారు... బనకచర్లను ఒప్పుకోం

కేంద్ర జలశక్తి మంత్రితో తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశం

బనకచర్ల అంశం ఒకటే అజెండాగా పెడితే చర్చకు రాలేమని ఇప్పటికే స్పష్టం చేశామన్న కోమటిరెడ్డి

కాళేశ్వరం కూలిపోతే ప్రపంచ వింత అవుతుందని ఎద్దేవా



దసరా నాటికల్లా ఉప్పల్ ఫ్లైఓవర్ పూర్తవుతుందని రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్లారిటీ ఇచ్చారు. మంత్రి కోమటిరెడ్డి ఉప్పల్ రింగ్ రోడ్ నుండి నారపల్లి వరకు 8 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న ఉప్పల్ ఫ్లైఓవర్ పనులను మేడిపల్లి వద్ద పరిశీలించారు. 9 సంవత్సరాలుగా ఆర్థిక సమస్యలతో ఆగిపోయిన మిగతా 2లో

24 గంటల్లోనే ఇద్దరు రాజకీయ నాయకులు హత్యకు గురయ్యారన్న కేటీఆర్

రాజకీయ ప్రత్యర్థులను వేధించడం కోసం అధికార యంత్రాంగం పని చేస్తోందని విమర్శ

క్షీణిస్తున్న శాంతిభద్రతలు ప్రభుత్వానికి వివత్తుగా మారాయని వ్యాఖ్య

గురుకుల విద్యా సంస్థల్లో ఫుడ్ పాయిజనింగ్ సంఘటనలు, విద్యార్థుల మరణాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు.

## ఫుల్ టైమ్ హోంమంత్రి లేకపోతే ఏం జరుగుతుందో చూస్తున్నాం

ఎవరిని ఉరి తీయాలో చెప్పాలి?

ఒక తండ్రిగా అయినా రేవంత్ చర్యలు తీసుకోవాలి

రేవంత్‌లా దొంగలు, లంగలు



గురుకుల విద్యా సంస్థల్లో ఫుడ్ పాయిజనింగ్ సంఘటనలు, విద్యార్థుల మరణాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. మిగతా 2లో

## మత రాజకీయాలను ప్రోత్సహించేది లేదు



- కాంగ్రెస్ రిజర్వేషన్లు అడ్డం పెట్టుకొని మత రాజకీయాలకు తెరలేపిందని, వాటిని ఎట్టి పరిస్థితిలో సహించేది లేదని బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు వెల్లడించారు
- ఘట్‌కేసర్‌లోని ఔషాపూర్‌లో బిజెపి చీఫ్ రామచంద్రరావు అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర స్థాయి కార్యశాల నిర్వహించారు.
- ఈ సందర్భంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ఎటువంటి వ్యూహాలను అమలు చేయాలో పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేసారు. మిగతా 2లో

## జగన్ తప్ప ఇంకెవరూ అతన్ని సమర్థించడం లేదు

ప్రసన్నకుమార్ రెడ్డిపై చర్యలు తీసుకుంటున్నాం: అనిత

ప్రశాంతిరెడ్డిపై ప్రసన్న వ్యాఖ్యలను కొర్టులు కూడా తప్పుపట్టాయన్న అనిత

జగన్ మానవత్వం ఉన్న వ్యక్తిలా వ్యవహరించడం లేదని మండిపాటు

సొంత చెల్లెలు గురించే తప్పుడు ప్రచారం చేసిన చరిత్ర జగన్ దని విమర్శ



యాభైవేల ఓట్ల మెజార్టీతో గెలిచిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పై మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యల్ని మిగతా 2లో

## రక్షణేది.. ఐపీఎస్‌లు, పోలీసులకే వేధింపులు

వందల మంది పోలీసులను వీఆర్‌కు పంపారు

ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం, పోలీసుల తీరుపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.

కూటమి ప్రభుత్వంలో తప్పుడు కేసులు పెట్టి పోలీసు అధికారులనే సస్పెండ్ చేయించారు అని అన్నారు.



తాడేపల్లి: ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం, పోలీసుల తీరుపై వైఎస్సార్‌సీపీ అధినేత మిగతా 2లో

## వారే మనకు స్ఫూర్తి.. మనందరి లక్ష్యం అదే



- భారతదేశాన్ని 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.
- రైతులు, సైనికులు, శాస్త్రవేత్తల నుంచి ప్రేరణ పొంది దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. మిగతా 2లో

## 'ఎలాంటి ఆంక్షలనైనా ఎదుర్కొంటాం'.. ట్రంప్ హెచ్చరికలపై రష్యా ధీమా!

అమలులో ఉన్నాయి. వాటిని మేం సమర్థంగా ఎదుర్కొంటున్నాం. కొత్తవాటినీ దీటుగా ఎదుర్కొంటామని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు" అని రష్యా విదేశాంగశాఖ మంత్రి సెర్గెయ్ లావ్రోవ్ ధీమా వ్యక్తం చేశారు. చైనాలో షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సభ్యదేశాల విదేశాంగశాఖ మంత్రులు సమావేశం అనంతరం ఆయన మాట్లాడారు. ఉక్రెయిన్ యుద్ధం పరిష్కారానికి 50 రోజుల సమయం ఇవ్వడం వెనుక ట్రంప్ ఆంతర్యాన్ని తెలుసుకోవాలని ఉందన్నారు. గతంలోనూ 24 గంటలు, 100 రోజులు ఇలా గడువులు ఇచ్చారని గుర్తుచేశారు. ఉక్రెయిన్ యుద్ధం ముగింపు వ్యవహారంలో రష్యా వైఖరిపై ట్రంప్ ఇప్పటికే పలుమార్లు మండిపడ్డారు. సోమవారం నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుత్తెతో భేటీ సందర్భంగా.. పుతిన్‌పై విమర్శలు గుప్పించారు. ఆయన తీరు తీవ్ర అసంతృప్తికి గురిచేసిందన్నారు. " పుతిన్ పగలు అందంగా మాట్లాడతారు. రాత్రయితే ప్రజలపై బాంబులతో విరుచుకుపడతారు. ఆ ప్రవర్తన నచ్చట్లేదు" అని దుయ్యబట్టారు.

## రష్యాతో వ్యాపారం చేస్తే భారత్‌పై 100 శాతం సుంకం: నాటో హెచ్చరికలు

ఆ దేశంతో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తున్న దేశాలపై సుంకాలు విధిస్తామని బెదిరింపులకు పాల్పడింది. ఈ క్రమంలో మాస్కో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తే 100 శాతం సుంకం విధిస్తామని భారత్ తో సహా చైనా, బ్రెజిల్ దేశాలను నాటో హెచ్చరించింది. నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టె అమెరికా సెనెటర్లతో సమావేశమయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'చైనా అధ్యక్షుడు, భారత ప్రధాని, బ్రెజిల్ అధ్యక్షుడు ఎవరైనా రష్యాతో వ్యాపారం చేస్తూ.. వారి నుంచి చమురు, గ్యాస్ కొనుగోలు చేస్తే తీవ్రంగా పరిగణిస్తాం. ఆయా దేశాలపై 100 శాతం సుంకం విధిస్తాం. మాస్కోలోని ఆ వ్యక్తి (వ్లాదిమిర్ పుతిన్‌ను ఉద్దేశిస్తూ) శాంతి చర్చలకు రాకపోతే పరిస్థితి తీవ్రంగా ఉంటుంది. మా పరిణామాలు ఈ దేశాలను తీవ్రంగా దెబ్బతీస్తాయి. కాబట్టి వ్లాదిమిర్ పుతిన్‌కు వెంటనే ఫోన్ చేసి శాంతి చర్చలను సీరియస్‌గా తీసుకోవాలని ఒత్తిడి తీసుకురండి.

## మత రాజకీయాలను ప్రోత్సహించేది లేదు

కాంగ్రెస్ రిజర్వేషన్లు అడ్డం పెట్టుకొని మత రాజకీయాలకు తెరలేపిందని, వాటిని ఎట్టి పరిస్థితిలో సహించేది లేదని బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు వెల్లడించారు. కాగా ఘట్‌కేసర్‌లోని ఔషాపూర్‌లో బిజెపి చీఫ్ రామచంద్రరావు అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర స్థాయి కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ఎటువంటి వ్యూహాలను అమలు చేయాలో పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేసారు. రామచంద్రరావు మాట్లాడుతూ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు అందులో 10 శాతం మతపరమైన రిజర్వేషన్లను కలపాలని చూస్తోందన్నారు. ఇది బీసీలకు వ్యతిరేకమైన చర్య అన్నారు. విద్యా, ఉద్యోగాల్లో మతపరమైన 4 శాతం రిజర్వేషన్లను బిజెపి గతంలోనే వ్యతిరేకించిందని గుర్తు చేసారు.

## వారే మనకు స్ఫూర్తి.. మనందరి లక్ష్యం అదే

కటక్: భారతదేశాన్ని 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. రైతులు, సైనికులు, శాస్త్రవేత్తల నుంచి ప్రేరణ పొంది దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఒడిశాలోని కటక్‌లో రావెన్షా యూనివర్సిటీ స్నాతకోత్సవానికి హాజరై ఆమె మాట్లాడారు. "భారత్‌లో అమృత్ కాలం నడుస్తోంది. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా నిలపడమే మనందరి లక్ష్యం. 'దేశమే మొదట.. తర్వాతే ఏదైనా' అనే భావనే మనకు అతిపెద్ద బలం. మన సైనికులు, రైతులు, శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, డాక్టర్లు ఆయా రంగాల్లో భారత్‌ను ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని మీరూ దేశాభివృద్ధిలో భాగస్వాములవ్వండి. విజ్ఞానం, నైపుణ్యాలు పెంపొందించుకోండి" అని పిలుపునిచ్చారు.

## బనకచర్ల ప్రాజెక్టుపై సోమవారం లోపు కమిటీ ఏర్పాటు

ఢిల్లీ వేదికగా కేంద్ర జలశక్తి శాఖ ఆధ్వర్యంలో జరిగిన తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశంలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య దీర్ఘకాలంగా నెలకొన్న జల వివాదాలపై చర్చలు సానుకూల వాతావరణంలో జరిగాయని ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. ఈ సమావేశం అనంతరం రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యంగా బనకచర్ల ప్రాజెక్టుపై సోమవారం లోపు ఒక కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డి పాల్గొన్న ఈ భేటీని ఇరు రాష్ట్రాల సంబంధాల్లో ఒక కీలక ఘట్టంగా అభివర్ణించారు. మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ, స్నేహపూర్వక వాతావరణంలో చర్చలు కొనసాగాయని తెలిపారు. కృష్ణా నది నిర్వహణ బోర్డు అమరావతిలో, గోదావరి నది నిర్వహణ బోర్డు హైదరాబాద్‌లోనే కొనసాగాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. రెండు రాష్ట్రాలు సమర్పించిన ప్రతిపాదనల్లోని సాంకేతిక అంశాలపై కూలంకషంగా చర్చించినట్లు తెలిపారు. ఈ సమావేశం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న జల సమస్యల పరిష్కారానికి ఒక శుభ పరిణామంగా భావిస్తున్నామని అన్నారు. ఇరు రాష్ట్రాల రైతులకు, ప్రజలకు లబ్ధి చేకూర్చే ఒప్పందానికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు వివరించారు.

## కాలం ఎంత విచిత్రమైనదో చూశారా పిఠాపురం పీఠాధిపతి పవన్ కల్యాణ్ గారూ!

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై వైసీపీ అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "కాలం ఎంత విచిత్రమైనదో చూశారా పిఠాపురం పీఠాధిపతి పవన్ కల్యాణ్ గారూ..." అంటూ వ్యంగ్యంగా ప్రారంభించిన ఆమె, వాలంటీర్లపై గతంలో పవన్ కల్యాణ్ చేసిన ఆరోపణలు, ప్రస్తుత పరిస్థితులను ప్రస్తావిస్తూ అనేక ప్రశ్నలు సంధించారు. శ్యామల స్పందిస్తూ, "30 వేల మంది మహిళల అక్రమ రవాణాకు పాల్పడ్డారంటూ వాలంటీర్లపై నింద వేశారు!" అని గుర్తు చేశారు. అయితే, ఇప్పుడు సొంత పార్టీకి చెందిన ఒక మహిళా నేత తమకు జరిగిన వేధింపులపై స్వయంగా పవన్ కల్యాణ్‌కు ఫిర్యాదు చేసినా ఆయన ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. "మీరు టీడీపీకి భయపడ్డారో ఏమో గానీ... మొత్తానికి నోరు ఎత్తలేకపోయారు చూశారా..!" అని ఎద్దేవా చేశారు. గతంలో చంద్రబాబు హయాంలో జరిగిన సుగాలి ప్రీతి హత్య గురించి జగన్ మోహన్ రెడ్డిని ప్రశ్నిస్తూ పవన్ కల్యాణ్ పూనకాలు వచ్చినట్టు ఊగిపోయే వారు కదా....? అని శ్యామల గుర్తుచేశారు. కానీ ఇప్పుడు తన సొంత పార్టీ మహిళా నేతకు అన్యాయం జరిగినప్పుడు ఎందుకు న్యాయం చేయలేకపోయారని ఆమె నిలదీశారు.

## ఢిల్లీలో చంద్రబాబు, రేవంత్ రెడ్డి కీలక సమావేశం

దేశ రాజధాని ఢిల్లీలోని శ్రమ శక్తి భవన్‌లో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించిన బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుతో పాటు తెలంగాణ ప్రతిపాదించిన పది అంశాలపై కీలక చర్చ జరిగే అవకాశం ఉంది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జలవనరుల శాఖ మంత్రులు నిమ్మల రామానాయుడు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇరు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, జలవనరుల శాఖ కార్యదర్శులు, ఇంజినీర్లు పాల్గొన్నారు. అంతకుముందు, ముఖ్యమంత్రులు తమ తమ రాష్ట్రాల అధికారులతో సమావేశమయ్యారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో లేవనెత్తాల్సిన అంశాలపై చర్చించారు. ఇరువురు ముఖ్యమంత్రులు తమ తమ రాష్ట్రాల అధికారులతో గంటన్నర పాటు సమావేశమయ్యారు.

## నిన్నటి తరం ఆయుధాలతో నేడు విజయం సాధించలేం.. ఆపరేషన్ సిందూర్‌పై సీడీఎస్ చౌహాన్ సంచలన వ్యాఖ్యలు

ఆధునిక యుద్ధ సవాళ్లను ఎదుర్కోవడానికి సంప్రదాయ ఆయుధాలు సరిపోవని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ స్పష్టం చేశారు. భారత సైన్యం అత్యాధునిక సాంకేతికత, ఆధునిక యుద్ధ వ్యూహాలను అవలంబించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఈ మేరకు గతంలో 'ఆపరేషన్ సిందూర్'ను ఉదహరిస్తూ ఆధునిక సాంకేతికత ప్రాముఖ్యతను వివరించారు. మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన ఒక రక్షణ సదస్సులో అనిల్ చౌహాన్ మాట్లాడుతూ.. సైన్యం ఆధునీకరణపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. "ప్రస్తుత యుద్ధాలను గత కాలపు ఆయుధాలతో గెలవడం సాధ్యం కాదు. ఆధునిక యుద్ధం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డ్రోన్ టెక్నాలజీ, సైబర్ వార్‌ఫేర్, అధునాతన ఆయుధ వ్యవస్థలపై ఆధారపడి ఉంటుంది.

# ఉద్యోగాల కల్పనే లక్ష్యం.

ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారులతో మంత్రి సమీక్షించారు. డిస్ట్రిక్ట్ ఎంప్లాయింట్ ఆఫీసర్ ను డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ అండ్ స్కిల్ ఆఫీసర్ గా మార్చి.. వారి ఆధ్వర్యంలో జాబ్ మేళాలు, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో 3 నెలలకు ఒకసారి జాబ్ మేళాలు నిర్వహిస్తున్న తీరును అధికారులు మంత్రికి వివరించారు. నైపుణ్య శిక్షణ ద్వారా విదేశాల్లో మెరుగైన ఉపాధి అవకాశాలను ఓంక్యాప్ ద్వారా కల్పించాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. అదేవిధంగా ఉపాధి కోసం విదేశాలకు వెళ్తున్న వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వారికి తగిన సహాయక మార్గదర్శకాలను రూపొందించాలని ఆదేశించారు. వారికి ఏమైనా ఇబ్బందులు తలెత్తితే హెల్ప్ లైన్ నెంబర్ 0863-2340678, లేదా వాట్సాప్ నెంబర్ 8500027678 ను సంప్రదించాలని సూచించారు. ఇటీవల థాయ్ లాండ్ లో ఉద్యోగాల పేరుతో ఏజెన్సీల చేతిలో మోసపోయిన వారిని ఓంక్యాప్, ఎన్ఆర్ టి ద్వారా స్వదేశానికి రప్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగం కార్యదర్శి కోన శశిధర్, ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఎండీ, సీఈవో జి.గణేశ్ కుమార్, కాలేజి ఎడ్యుకేషన్ డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా, ఇంటర్నేషనల్ స్కిల్లింగ్ అండ్ మొబిలిటీ అడ్వైజర్ సీత శర్మ, ఏపీఎస్ఎస్ డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.రఘు తదితరులు పాల్గొన్నారు. ఏపీలో ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఈ క్రమంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల ఉన్నతాధికారులతో ఉండవల్లి నివాసం లో మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు(జిసిసి), డాటా సెంటర్ల ఏర్పాటుకు ఇప్పటివరకు 95 ప్రముఖ సంస్థలు లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయని అన్నారు. ఆ సంస్థలు త్వరితగతిన తమ యూనిట్లను ఏర్పాటు చేయడానికి అవసరమైన అనుమతులు, ఇతర సౌకర్యాలు కల్పించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ క్రమంలో ప్రతిష్టాత్మక సంస్థలైన టిసిఎస్, కాగ్నిజెంట్ సంస్థలకు విశాఖలో ఇప్పటికే భూకేటాయింపులు పూర్తి చేశామని అధికారులు తెలిపారు. ఆ సంస్థలు సాధ్యమైనంత త్వరగా కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఇటీవల తమ బెంగళూరు పర్యటనలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్(జిసిసి)ల ఏర్పాటుకు ఎఎన్ఎస్ఆర్, సత్వ సంస్థలు ఎంఓయులు కుదుర్చుకున్నాయని, ఈ రెండింటి ద్వారానే యువతకు 35 వేల ఉద్యోగాలు రానున్నాయని చెప్పారు. ఎంఓయూలు చేసుకున్న సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ యూనిట్లు ఏర్పాటు చేసేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని తెలిపారు. రాష్ట్రానికి వచ్చే చిన్న సంస్థల కోసం 26 జిల్లా కేంద్రాల్లో కో వర్కింగ్ స్పేస్ సిద్ధం చేయాలని సూచించారు. ఈ తరుణంలో రాష్ట్రంలో నవీన ఆవిష్కరణలు, స్టార్టప్ ల ప్రోత్సాహానికి తలపెట్టిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను త్వరలోనే ప్రారంభించనున్నట్లు మంత్రి లోకేష్ తెలిపారు. బెంగళూరు సమీపంలోని దేవనహళ్లి తాలూకాలోని చన్నరాయపట్న, చుట్టుపక్కల గ్రామాల్లో ఏరోస్పేస్ ప్రాజెక్టు కోసం చేపట్టదలచిన భూసేకరణ ప్రక్రియను కర్ణాటక ప్రభుత్వం ఉపసంహరించుకుంది. రైతుల తీవ్ర నిరసనల నేపథ్యంలో ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఈ కీలక నిర్ణయాన్ని ప్రకటించారు. ఏరోస్పేస్ ప్రాజెక్టు కోసం 1,777 ఎకరాలను సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం తొలుత ప్రణాళిక వేసింది. అయితే, ఈ ప్రాంతంలోని రైతులు, భూ యజమానులు భూసేకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. పరిశ్రమలు తరలిపోయే అవకాశం ఉన్నప్పటికీ, రైతుల ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ భూసేకరణను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి సిద్దరామయ్య ప్రకటించారు. ఈ నేపథ్యంలో, ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పందించారు. "ఈ వార్త విన్నందుకు బాధగా ఉంది. అయితే, నా దగ్గర మీకోసం ఓ మంచి ఆలోచన ఉంది. మీరు ఆంధ్రప్రదేశ్‌ను ఎందుకు పరిశీలించకూడదు? మీ కోసం మా వద్ద ఒక ఆకర్షణీయమైన ఏరోస్పేస్ పాలసీ ఉంది. అత్యుత్తమ ప్రోత్సాహకాలతో పాటు, బెంగుళూరుకు దగ్గరగా 8,000 ఎకరాలకు పైగా భూమి కూడా ఉంది! త్వరలోనే మనం కూర్చుని మాట్లాడుకోవాలని ఆశిస్తున్నాను" అంటూ నారా లోకేశ్ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు. చంద్రబాబు, రేవంత్‌రెడ్డి పరస్పరం కరచాలనం చేసుకున్నారు.

## ఫుల్ టైమ్ హోంమంత్రి లేకపోతే ఏం జరుగుతుందో చూస్తున్నాం

ఈ మేరకు ఆయన మంగళవారం ఎక్స్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. ఒక్క సంవత్సర కాలంలో వేల మంది విద్యార్థులు కల్తీ ఆహారంతో ఫుడ్ పాయిజన్‌కు గురవడం, వంద మందికి పైగా విద్యార్థులు చనిపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమని ఆరోపించారు. రాష్ట్ర సీఎం, విద్యాశాఖ మంత్రి అయిన రేవంత్ రెడ్డి దీనికి పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనలు జరిగిన తరువాత కూడా ప్రభుత్వం పట్టించుకోకపోవడం రేవంత్ నియంతృత్వ, అమానవీయ పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు .ఇంత మంది విద్యార్థులు అనారోగ్యం పాలైనా, ఆత్మహత్యలు చేసుకున్నా, మరణాల పాలయ్యినా రేవంత్ రెడ్డి పట్టించుకోకపోవడం నేరపూరిత నిర్లక్ష్యమని తెలిపారు. గురుకుల విద్యాసంస్థల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజనింగ్, మరణాల అంశాన్ని ప్రభుత్వ దృష్టికి అనేక సార్లు తీసుకువచ్చిన ప్రతిసారీ.. రాష్ట్ర మంత్రులు కంటి తుడుపు చర్యలతో పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారని, ఎన్నిసార్లు చెప్పినా ప్రభుత్వం ఈ విషయం పట్టించుకోలేదని ఆరోపించారు. రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ఒక్క సమీక్ష చేయడానికి కూడా సమయం కేటాయించలేక పోయారని తెలిపారు. పిల్లలు కలిగిన ఒక తండ్రిగా అడుగుతున్న.. ఈ అంశంలో ముఖ్యమంత్రిగా కాకుండా కనీసం ఒక తండ్రిగా అయినా రేవంత్ రెడ్డి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. తన పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం ఆహారం బదులు విషం పెడితే సీఎం ఊరుకుంటాడా? ఇదే పరిస్థితి సీఎం పిల్లలకు జరిగితే కూడా ఇలానే వదిలేస్తారా? దయచేసి ముఖ్యమంత్రి ఈ అంశాన్ని గంభీరంగా ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల మన కుటుంబ సభ్యులు, మీ కుటుంబ సభ్యులు నష్టపోతే మీరు ఊరుకుంటారా? మీ పిల్లలకు ప్రభుత్వం విషం కలిపిన ఆహారం పెడితే మౌనంగా ఉంటారా? అని ప్రశ్నించారు. ఇన్ని దారుణాలు జరుగుతున్నా బాధ్యత ఎవరిది? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి గతంలో అన్నట్లే ఇప్పుడు ఎవరు బాధ్యులు? ఎవరిని ఉరి తీయాలో చెప్పాలని విమర్శించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డికి మరో సంచలన సవాల్ విసిరారు. సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డపై చర్చకు రావాలని ఛాలెంజ్ చేసారు. చర్చ మేడిగడ్డ మీదనే పెడదామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టును కులేశ్వరం అని ఎద్దేవా చేస్తున్న రేవంత్ దమ్ముంటే తన సవాల్ స్వీకరించాలని డిమాండ్ చేసారు. కాగా ఇదివరకే రైతు సంక్షేమంపై ఎవరు ఏం చేశారో తేల్చుకుందాం రమ్మని కేటీఆర్ రేవంత్ రెడ్డిని ప్రెస్ క్లబ్ కి రమ్మని సవాల్ విసిరిన సంగతి తెలిసిందే. నిన్న హైదరాబాద్ లోని మలక్ పేట్ లో సీపీఐ నేత చందునాయక్ ను దుండగులు తుపాకీతో కాల్చి చంపిన సంగతి తెలిసిందే. మరోవైపు మెదక్ జిల్లాలో కాంగ్రెస్ నేత, పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి అనిల్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ... కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర యంత్రాంగం మొత్తం వ్యక్తిగత ప్రతీకార రాజకీయాల కోసం, రాజకీయ ప్రత్యర్థులను వేధించడం కోసం పని చేస్తే ఏం జరుగుతుందో చూస్తున్నామని కేటీఆర్ అన్నారు. రాష్ట్రానికి ఫుల్ టైమ్ హోంమంత్రి లేకపోతే ఏం జరుగుతుందో చూస్తున్నామని చెప్పారు.

## రక్షణేది.. ఐపీఎస్‌లు, పోలీసులకే వేధింపులు

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వంలో తప్పుడు కేసులు పెట్టి పోలీసు అధికారులనే సస్పెండ్ చేయించారు అని అన్నారు. వందల మంది పోలీసులను వీఆర్‌కు పంపారు అని చెప్పుకొచ్చారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'పీపుల్ ఫ్రెండ్లీ పోలీసులు.. గతంలో మా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో తలెత్తుకుని పోలీసులు వివక్ష లేకుండా పని చేశారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. చంద్రబాబు మాట ఏ పోలీసు అధికారి అయినా వినాల్సిందే.. లేకుంటే ఇబ్బందులు తప్పవు. తప్పుడు కేసులు పెట్టి పోలీసు అధికారులనే సస్పెండ్ చేయించారు. వందల మంది పోలీసులను వీఆర్‌కు పంపారు డీజీ స్థాయి అధికారులను కూడా వేధిస్తున్నారు. సీనియర్ ఐపీఎస్‌లు పీఎస్ఆర్, సంజయ్, కాంతిరాణా, విశాల్ గున్నీపై తప్పుడు కేసులు బనాయించారు. ఎనిమిది మంది డీఎస్పీలను సస్పెండ్ చేశారు. అనేక మంది సిన్సియర్ అధికారులకు పోస్టింగ్స్ ఇవ్వకుండా వేధిస్తున్నారు. తన మోచేతి నీళ్లు తాగే అధికారులను చంద్రబాబు తన కరప్షన్‌లో భాగం చేస్తున్నారు. ఇవేవీ భరించలేక సిద్ధార్థ కౌశల్ లాంటి యంగ్ అధికారుల రాజీనామా చేసిన పరిస్థితి చూశాం.. చంద్రబాబు ప్రభుత్వం అంతగా వేధిస్తోంది. ఏపీలో ప్రజాస్వామ్యం లేదు. రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రంలో భయానక పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలో రాజ్యాంగ మనుగడ ప్రశ్నార్థకంగా మారింది' అని ఘాటు విమర్శలు చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను చంద్రబాబు ప్రభుత్వం ఎగ్గొడుతున్న తీరును.. రాష్ట్రంలో రాజ్యాంగ ఉల్లంఘన పరిస్థితులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులపై జరుగుతున్న దాడుల పర్వం, అక్రమ కేసులు.. అరెస్టులపై ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మాట్లాడారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్రకార్యాలయంలో ఆయన ఒక్కో అంశాన్ని ప్రస్తావిస్తూ.. కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఇటీవల చంద్రబాబు కుట్రల నేపథ్యం. రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్న వైఖరి. పొలిటికల్ గవర్నెన్స్ నడిపిస్తున్న తీరు.. ఇవన్నీ రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టిస్తున్నాయి. రాష్ట్రంలో రాజ్యాంగం ఉనికి, చట్టం కూడా ప్రశ్నార్థకంగా మారిన పరిస్థితి కనిపిస్తోంది. ప్రజలకు ఏ కష్టం వచ్చినా, పలుకుతోంది వైయస్సార్‌సీపీ మాత్రమే. ఎవరికి ఏ కష్టం వచ్చినా.. రైతులు, అక్కచెల్లెమ్మలు, నిరుద్యోగులు, విద్యార్థులు.. చివరకు ఉద్యోగులకు కష్టం వచ్చినా కూడా వైయస్సార్‌సీపీనే ప్రశ్నిస్తోంది. ఇంకా అధికారం కోసం చంద్రబాబు ఇచ్చిన అడ్డగోలు హామీలు. మోసం చేసిన విధానం. వాటిని ఆ మోసాలు ఎండగడుతూ ప్రశ్నిస్తున్న పార్టీ కూడా ఒక్క వైయస్సార్‌సీపీ మాత్రమే. ప్రతిపక్షంగా ఒక పార్టీ ఉన్నప్పుడు, ఆ పార్టీ ప్రజల అభిప్రాయాలు సమీకరించడం, ప్రజలకు సంఘీభావంగా వారితో గొంతు కలపడం, వారికి తోడుగా నిలబడడం ధర్మం కూడా ప్రతిపక్షానిదే. ఏడాది నుంచి చంద్రబాబుగారు ఒక్క హామీ కూడా నిలబెట్టుకోలేదు. అందరినీ ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. అందుకే రైతులకు గిట్టుబాటు ధర కోసం, వారికి పెట్టుబడి సాయం అందకపోవడం, ఉచిత పంటల బీమాను ఎత్తివేసిన పరస్థితి, లేని ఇన్‌పుట్ సబ్సిడీ అన్నింటిపై 2024, డిసెంబరు 13న వైయస్సార్‌సీపీ రాష్ట్రంలో ధర్నా కార్యక్రమం చేశాం. కరెంటు ఛార్జీల బాదుడుపై గత డిసెంబరు 24న రాష్ట్రంలో నిరసన కార్యక్రమం. ఏడాదిలోనే రూ.15 వేల కోట్లకు పైగా బాదుడుపై నిరసన కార్యక్రమం. పోరుబాట నిర్వహించాం. పిల్లల చదువులతో చంద్రబాబు చెలగాటం. విద్యాదీవెన, వసతిదీవెన ఎగ్గొట్టిన వైనం. వాటన్నింటిపై మార్చి 12, యువతపోరు నిర్వహించాం. నిరుద్యోగ భృతి గురించి కూడా ప్రశ్నించాం. జూన్ 4న రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబు మోసాలు వివరిస్తూ, వెన్నుపోటు దినం నిర్వహించాం. చంద్రబాబుగారు ఎగ్గొట్టిన బాకీలు అడిగాం. ఆరోజు రాష్ట్రమంతా కార్యక్రమం. ఇప్పుడు కూడా బాబు ష్యూరిటీ. మోసం గ్యారెంటీ అన్న నినాదంతో, 'రీకాలింగ్ ఆఫ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో' పేరుతో చంద్రబాబు మోసాలు ఎత్తి చూపుతూ, ప్రజలను చైతన్యులను చేస్తూ.. నాడు చంద్రబాబు ఇచ్చిన బాండ్లు టీడీపీ నాయకులకు చూపిస్తూ, ప్రభుత్వం పడిన బకాయిలు అడుగుతూ రాష్ట్రమంతా కార్యక్రమం కొనసాగుతోంది. జూలై (ఈనెల) 21 నుంచి గ్రామస్థాయిలో ఈ కార్యక్రమం జరుగుతుంది. ప్రతి గ్రామంలో అందరినీ చైతన్యులను చేసే దిశగా కార్యక్రమం నిర్వహిస్తాం. చంద్రబాబుపై ప్రజలకు పూర్తిగా నమ్మకం పోయింది.

## జగన్ తప్ప ఇంకెవరూ అతన్ని సమర్థించడం లేదు

కోర్టులు కూడా తప్పు పట్టాయని, అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని హోంమంత్రి అనిత వెల్లడించారు. ప్రసన్నకుమార్ రెడ్డి విషయంపై మీడియాతో మాట్లాడిన ఆమె.. అతని వ్యాఖ్యల్ని జగన్ తప్ప ఎవరూ సమర్థించడం లేదని, జగన్ వద్దే ప్రసన్నకుమార్ అలాంటి మాటలు నేర్చుకున్నాడని దుయ్యబట్టారు. ఒకపార్టీకి అధ్యక్షుడిగా ఉన్న జగన్.. కనీసం మానవత్వం ఉన్న మనిషిలా కూడా వ్యవహరించడం లేదని విమర్శించారు. రక్తం పంచుకుని పుట్టిన సొంత చెల్లెలి గురించే తప్పుడు ప్రచారం చేసిన నీచ చరిత్రను జగన్ మూటగట్టుకున్నారన్నారు. రౌడీషీటర్లు, బెట్టింగ్ యాప్ లో డబ్బులు పోగొట్టుకుని ఆత్మహత్య చేసుకున్న వారి కుటుంబాల్ని ఆయన పరామర్శిస్తున్నారని, ఆయన పర్యటనల్లో ఒకసారి తలకాయ, మరోసారి మామిడికాయల్ని తొక్కించారని విమర్శలు గుప్పించారు. రప్పా రప్పా నరుకుతాం అనడం తప్పో కాదో ప్రజలు కూడా ఆలోచించాలని హోంమంత్రి అనిత హితవు పలికారు. కాగా.. ప్రసన్నకుమార్ రెడ్డి కోవూరు ఎమ్మెల్యేపై చేసిన అవమానకరమైన వ్యాఖ్యలపై ఒక మహిళ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. అతనిపై బీఎన్ఎస్ 74, 75, 79, 296 సెక్షన్ల కింద కేసు ఫైల్ చేసినట్లు తెలిపారు. ఆయన వ్యాఖ్యలపై కోర్టు సైతం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం ఉండి కూడా మహిళా ఎమ్మెల్యేపై ఇలాంటి వ్యాఖ్యలు చేయాల్సిన అవసరం ఏంటని మొట్టికాయలు వేసింది. వైసీపీ అధినేత జగన్ మానవత్వం ఉన్న మనిషిలా వ్యవహరించడం లేదని ఏపీ హోంమంత్రి అనిత మండిపడ్డారు. జగన్ నుంచే ప్రసన్నకుమార్ రెడ్డి నేర్చుకున్నారని... మహిళా (ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి) నేతపై ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలను న్యాయస్థానాలు కూడా తప్పుపట్టాయని చెప్పారు. ప్రసన్నపై చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రసన్న తీరును జగన్ తప్ప ఎవరూ సమర్థించడం లేదని అనిత విమర్శించారు. రక్తం పంచుకుని పుట్టిన సొంత చెల్లెలు గురించే తప్పుడు ప్రచారం చేసిన చరిత్ర జగన్ దని మండిపడ్డారు. బెట్టింగ్ యాప్ లలో డబ్బులు పోగొట్టుకుని ఆత్మహత్య చేసుకున్నవారి కుటుంబాలను, రౌడీషీటర్లను జగన్ పరామర్శిస్తున్నారని చెప్పారు. జగన్ పర్యటనల్లో ఒకసారి తలకాయను, మరోసారి మామిడికాయలను తొక్కించారని అన్నారు. రప్పా రప్పా నరుకుతామని అనడం తప్పుకాదా? అని ప్రశ్నించారు.

సంతరించుకుంది. అయితే ఆ లేఖలో కీలక విషయాలను ప్రస్తావించారు. జూలై 21 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశంలో జమ్ముకశ్మీర్‌కు పూర్తి రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని కోరారు. అదేవిధంగా లడాఖ్ యూనియన్ టెరిటరీని రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్ కింద చేర్చాలని డిమాండ్ చేశారు. గతంతో ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాలుగా, జమ్మూకశ్మీర్ ప్రజలు నిరంతరంగా పూర్తి రాష్ట్ర హోదా పునరుద్ధరణ కోసం డిమాండ్ చేస్తున్నారని గుర్తు చేశారు. వారి అభ్యర్థన న్యాయసమ్మతమైనదని రాజ్యాంగ, ప్రజాస్వామ్య హక్కులకు లోబడి ఉందని పేర్కొన్నారు.. గతంలో కొన్ని యూనియన్ టెరిటరీలకు రాష్ట్ర హోదా ఇచ్చిన సందర్భాలు ఉన్నప్పటికీ, జమ్మూకశ్మీర్ విషయంలో ఆలస్యం చేయడంలో ఆంతర్యమేంటని ఖర్గే, రాహుల్ గాంధీ ప్రధానికి మోడీకి రాసిన లేఖలో ప్రస్తావించారు. ప్రధాని మోడీకి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. ఈ నెల 21న ప్రారంభమయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో జమ్మూకశ్మీర్ కు పూర్తి స్థాయి రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని కోరారు. లఢఖ్ కేంద్ర పాలిత ప్రాంతాన్ని రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్ కింద చేర్చాలని డిమాండ్ చేశారు. జమ్ముకశ్మీర్ కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని గతంలో మీరు హామీ ఇచ్చారని రాహుల్, ఖర్గే గుర్తు చేశారు. గత ఐదేళ్లుగా జమ్మూకశ్మీర్ ప్రజలు పూర్తి రాష్ట్ర హోదా కోసం డిమాండ్ చేస్తున్నారని అన్నారు. వారి అభ్యర్థన న్యాయసమ్మతమైనదని చెప్పారు.

## దసరా నాటికి ఉప్పల్ ఫ్లైఓవర్ పూర్తి

ఈ పనులకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త ఊపు తెచ్చిందన్నారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో చర్చలు జరిపి, పాత కాంట్రాక్టర్లను మార్చి పనులను వేగవంతం చేశామని పేర్కొన్నారు. ఈ ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తయితే ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. నగరంలో పివి ఎక్స్‌ప్రెస్ హైవే తర్వాత అతిపెద్ద ఫ్లైఓవర్‌గా ఇది నిలవనుందని తెలిపిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. దసరా నాటికి ఈ ఫ్లైఓవర్‌ను ప్రజల వినియోగానికి అందుబాటులోకి తేవడానికి ప్రయత్నం చేస్తున్నామని స్పష్టం చేసారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రభుత్వవిప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కలిసి జిల్లాలోని ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల ప్రక్రియపై సమీక్షించారు. ప్రజలందరికీ సంక్షేమ పథకాలు చేరవేయడంలో అధికారులు ముఖ్యపాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం నేపథ్యంలో తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందించారు. ఏపీ ప్రతిపాదిస్తున్న బనకచర్లను ఒప్పుకునే పరిస్థితే లేదని అన్నారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్ట్ అంశం ఒక్కటే అజెండాగా పెడితే చర్చకు రాలేమని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి స్పష్టం చేశామని తెలిపారు. ఇప్పటికే తెలంగాణకు చెందిన కృష్ణా జలాలను చంద్రబాబు, జగన్ ఏపీకి తరలించుకుపోయారని కోమటిరెడ్డి అన్నారు. భవిష్యత్తులో గోదావరిపై నాసిక్ లో ప్రాజెక్టు కడిగే తెలంగాణ పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు దేశంలోనే ఒక వింత అని... అది కూలిపోతే ప్రపంచంలో మరో వింతగా మారుతుందని ఎద్దేవా చేశారు. మేడిగడ్డ ప్రాజెట్లు మొత్తం కూలిపోతుందని ఇప్పటికే ఎన్డీఎస్ఏ రిపోర్టు కూడా ఇచ్చిందని తెలిపారు. ఉప్పల్‌లో ఎలివేటెడ్ కారిడార్ పనులను తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్థానిక ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. 2017లో ప్రారంభమైన ఉప్పల్- నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు కొన్నాళ్లుగా నిలిచిపోయాయి. నిర్మాణ పనులు అర్ధంతరంగా ఆపేయడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. గుంతల రోడ్డుపై అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కొన్ని కారణాల వల్ల ఎలివేటెడ్ కారిడార్ పనులు పూర్తి కాలేదని, ఈ విషయంలో ఎవరినీ తప్పు పట్టాల్సిన అవసరం లేదన్నారు. తొలుత నిర్మాణ పనులు చేపట్టిన గాయత్రీ సంస్థ తప్పుకోవడంతో పనులను మరో సంస్థకు అప్పగించామన్నారు. త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసి దసరా నాటికి అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి తెలిపారు.

అఖండ భూమి

గురువారం 17-07-2025

# రాయగడ రోడ్డులో గెడ్డ గట్టు కబ్జా తొలగించాలి



పార్వతీపురం మున్సిపాలిటీలో కబ్జాకు గురైన చెరువులను రక్షించాలి

తహసిల్దారును కోరిన కాంగ్రెస్, ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి ప్రతినిధులు

**పార్వతీపురం మన్యం జిల్లా ప్రతినిధి జూలై 16 (అఖండ భూమి న్యూస్):** దత్తమహేశ్వరరావు పార్వతీపురం పట్టణంలోని రాయగడ రోడ్ లో గల చెత్త డంపింగ్ యార్డ్ సమీపంలో ఉన్న గోప సాగరం చెరువుకి నీటిని తీసుకుని వెళ్లే గడ్డ గట్టు ఆక్రమణకు గురవుతోందని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు, ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల దాలినాయుడు, పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు వారణాసి శ్రీహరి, ఉపాధ్యక్షులు చుక్క చంద్రరావు తదితరులు కోరారు. బుధవారం పార్వతీపురం తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతీపురం మున్సిపాలిటీలోని రాయగడ రోడ్ లో గల చెత్త డంపింగ్ యార్డ్, గోప సాగరం సమీపంలో ఉన్న గెడ్డ గట్టుపై నిర్మాణాలు జరుగుతున్నాయని ఆరోపించారు. తక్షణమే దానిపై సర్వే జరిపి ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు జరిగితే వాటిని తొలగించాలని కోరారు. కళ్ళ ముందే నిర్మాణాలు జరుగుతున్న సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడం అన్యాయం అన్నారు. అలాగే పార్వతీపురం మున్సిపాలిటీలో ఇప్పటికే కబ్జాకు గురైన బిల్లబంద, దేవుడి బంధ, తమ్మి నాయుడు చెరువు, పాత్రుడిగారి కోనేరు, కొత్తవలస చెరువు, బోటువాని చెరువు, నెల్లిచెరువు, లక్ష్మనాయుడు చెరువు, లంకెల చెరువు, కోదువానిబంధ, కామయ్య బంధ తదితరు చెరువులను రక్షించాలన్నారు. వాటిలో నిర్మాణం జరుగుతున్న భవనాలను తొలగించాలన్నారు. పాత రికార్డుల ప్రకారం సర్వే జరిపించి ప్రభుత్వ చెరువులు, గెడ్డలకు సరిహద్దులు ఏర్పాటు చేసి వాటిని రక్షించాలన్నారు. వేల కోట్ల రూపాయల విలువైన చెరువులు మున్సిపాలిటీలో మాయమవుతున్నాయన్నారు. దీనివలన భూగర్భ జలాలు ఇంకిపోయాయన్నారు. వర్షాలు సకాలంలో కొరవటం లేదన్నారు. వేడిమి అధికంగా ఉందన్నారు. కాబట్టి తక్షణమే తగు చర్యలు తీసుకొని చెరువులను రక్షించాలని కోరారు.

## రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి..



**పార్వతిపురం మన్యం జిల్లా ప్రతినిధి జూలై 16 (అఖండ భూమి న్యూస్):** దత్తమహేశ్వరరావు కొమరాడ మండలం, గుణదతీలేసు, కెమిశీల పంచాయితీల్లో లాబేసు గ్రామంలో బుధవారం నాడు 26.80 లక్షలు అంచనా విలువతో అలాగే తులసివలస గ్రామంలో 24.20 లక్షలు అంచనా విలువతో జల్ జీవన్ మిషన్గ్రాంట్ ద్వారా నిర్మించిన ఇంటింటికి మంచి నీటి కుళాయి పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి ప్రారంభోత్సవం చేశారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కుళాయిని ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే స్వయంగా కుళాయి ద్వారా నీటిని పట్టి మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్, మండల కన్వీనర్ శేఖర్ పాత్రుడు, ఏఎంసి వైస్ చైర్మన్ గౌరీ శంకర్ రావు, నాయకులు దేవకోటి వెంకట్ నాయుడు, రాఘవ, హరి ప్రసాద్, పొన్నూరు వెంకట నాయుడు, శ్రీకర్, భానుజీరావు, బత్తిలి శ్రీను, బలరాం, గ్రామీణ నీటి సరఫరాధికారులు, బూత్ ఇన్చార్జిలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి



**గుడ్లూరు జూలై 16 (అఖండ భూమి న్యూస్):** గుడ్లూరు మండలం వైఎస్ఆర్సిపీపార్టీ నాయకులకు , కార్యకర్తలకు.స్వాగతంలివైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు %ూ%.జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకులిమాజీ శాసనసభ్యులు కందుకూరు వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలోలిరేపు అనగా తేదీ 17 / 7 /2025 గురువారం నాడు సమయం: సాయంత్రం 3:00 గంటలకు " బాబు ష్యూరిటీ... మోసం గ్యారెంటీ " కార్యక్రమంలో భాగంగా గుడ్లూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరుగును.. స్థలం :- గుడ్లూరులోని గ్రంథాలయం ఎదురుగా ఉన్న ఆర్యవైశ్య కల్యాణ మండపం నందు కావున గుడ్లూరు పట్టణ మరియు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుకుంటున్నాములిప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మరియు పాత్రికేయులు హాజరు కావలసినదిగా కోరుచున్నాము

## వ్యవసాయ కార్యాలయం ముందు యూరియా కోసం పడిగాపులు కాస్తున్న రైతులు

అసలు యూరియా ఇస్తారా....?ఇవ్వరా

రైతులు ఆవేదన ...?



**అనంతసాగరం జూలై 16 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన అనంతసాగరం కార్యాలయం ముందు రైతులు యూరియా కోసం అగసాట్లు అంతా ఇంత కాదు యూరియా వచ్చిన రైతులకి సరఫరా చేయడంలో వ్యవసాయ అధికారులు విఫలమవుతున్నారని రైతులు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. దేశానికి వెన్నుముక రైతు ఈ రోజుల్లో రైతు పండించిన పంటకు యూరియా నాటిన వరి పంటకు ఎరువులు సకాలంలో అందించకపోతే కనీసం పెట్టిన పెట్టుబడి కూడా రాదని ఈ విధంగా ఉంటే రైతులు ఆత్మహత్య చేసుకోవాల్సి వస్తుందని

## పత్తికొండ మార్కెట్ యార్డు డైరెక్టర్ గా మా భాష. సన్మానించిన టిడిపి నాయకులు.



**తుగ్గలి జూలై 16 (అఖండ భూమి న్యూస్):** పత్తికొండ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన చెన్నంపల్లి మా భాష కు మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, చెన్నంపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు ,కార్యకర్తలు బుధవారం ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణతో పార్టీ అభివృద్ధి కోసం కృషిచేసిన నాయకులను, కార్యకర్తలను, గుర్తించి వారికి పార్టీ అధిష్టానం న్యాయం చేస్తుందని తెలిపారు. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన మా భాష మాట్లాడుతూ తనకు పదవి ఇచ్చిన ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ కు,పదవి రావడానికి సహకరించిన మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడుకు, రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి కౌన్సిల్ వెంకటపతి ల కు జీవితాంతం రుణపడి ఉంటానని, అలాగే టిడిపి పార్టీ అభివృద్ధి కోసం మరింత కష్టపడి పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బత్తిన దేవేంద్ర, అక్బర్ వలి, రామయ్య ,గిరి గేట్ల బలరాముడు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు మోమోరియల్ ట్రస్టుకు స్థలం కేటాయింపు పై హర్షం వ్యక్తం చేసిన జగ్గంపేట ఆర్యవైశ్యులు



**కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 16 (అఖండ భూమి న్యూస్):** స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలవేసి అంజలి ఘటించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనంకు ఆరు ఎకరాల 80 సెంట్లు స్థలం కేటాయింపు పై హర్షం వ్యక్తం చేస్తూ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు(కొండబాబు ) మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు దశ దిశ రూపొందిస్తున్న వెజినరీ నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అమరజీవి పొట్టి శ్రీరాములు రాష్ట్రానికి చేసిన సేవలను గుర్తిస్తూ ఆయన ఆత్మ బలిదానాన్ని గుర్తు చేసుకుంటూ రాష్ట్ర రాజధాని అమరావతిలో అమరజీ పొట్టి శ్రీరాములు ట్రస్ట్ కు 6 ఎకరాల 80 సెంట్లు స్థలం కేటాయించి 58 అడుగుల పొట్టి శ్రీరాములు గారి విగ్రహాన్ని నెలకొల్పి స్మృతి వనం ఏర్పాటు చేయడం మా ఆర్యవైశ్యులందరికీ ఎంతో ఆనందంగా ఉందని స్మృతి మనం పెట్టే ప్రాంతం ఒక పర్యాటక ప్రాంతంగా బాసిల్లడానికి కుటమి ప్రభుత్వం చేస్తున్న ఇంతటి మహత్కార్యాన్ని స్వాగతిస్తూ అర్థం వ్యక్తం చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, మంత్రి లోకేష్ కి, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డుండి రాకేష్ కి, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో బి నూకబాబు, కంచర్ల శ్రీనివాస్, కంచర్ల బాబు, కొత్త నాగ పండు, వి రాధాకృష్ణ రావు, కొత్త రాము, కొత్త వీర్రాజు, కొత్త నాగేశ్వరరావు, వి వెంకటేశ్వరరావు, మాతంశెట్టి సాయిబాబా, మాతంశెట్టి నారాయణ, మానేపల్లి నానాజీ, కొత్త శ్రీను, అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్య రక్షణ కోసం సి హెచ్ సి ని అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!

డయాలసిస్ వార్డు, జనరల్ వార్డును క్షుణ్ణంగా పరిశీలించి,

సిబ్బంది వివరాలను ఆరా తీసిన ఎమ్మెల్యే..!



**వింజమూరు జూలై 16 (అఖండ భూమి న్యూస్):** ప్రజారోగ్య రక్షణ కోసం ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మంగళవారం అర్ధరాత్రి వింజమూరు మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. రాత్రి 12 గంటల సమయంలో ఆస్పత్రి ప్రాంగణంలోనికి చేరుకున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్, నైట్ డ్యూటీ లో ఉన్న, డాక్టర్ శ్వేత మేడం తో కలిసి ఆసుపత్రిలోని, డయాలసిస్ వార్డు, జనరల్ వార్డులను, తనిఖీ చేశారు. సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో డాక్టర్లు సిబ్బంది ఉండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. మెడిసిన్ అందుబాటులో ఉంచుకొని ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. అర్ధరాత్రి ఆసుపత్రిని తనిఖీ చేయడం పట్ల అధికారుల్లో ఆందోళన మొదలైంది. ఎప్పుడు ఏ కార్యాలయానికి వస్తారో, ఏమి వివరాలు అడుగుతారో, ఎవరిపై ఏటుపడుతుందోనని, అధికారుల అప్రమత్తమయ్యారు. ప్రజల కోసం పరితపించే ఇటువంటి ఎమ్మెల్యేని గతంలో ఎన్నడూ చూడలేదని సీనియర్ సిటిజెన్లు హర్షం వ్యక్తం చేస్తూ అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, కార్యాలయం సిబ్బంది, ఆస్పత్రి సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## జి.మాడుగుల కార్యదర్శి గా విజయ రాజు బాధ్యతల స్వీకరణ



**జి.మాడుగుల, జూలై 16 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల సచివాలయం 1 కార్యదర్శిగా డి. విజయ రాజు బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఈయన ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో కోటపాడు మండలం నుండి ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పరిస్థితులను అవగాహన చేసుకొని అన్ని వర్గాలను సమన్వయం చేసుకొని పనిచేస్తానని ఆయన అన్నారు.

## "వీధి కుక్కలకు ఆహారం పెట్టాలనుకునేవారు ఇంట్లోకే తీసుకెళ్లి పెట్టాలి వీదిలో"కాదు అన్న సుప్రిం



**జూలై 16 (అఖండ భూమి న్యూస్):** వీధి కుక్కలకు ఆహారం పెట్టాలనుకునేవారు వీధుల్లో కాకుండా, వారి ఇంట్లోనే ఆహారం ఎందుకు పెట్టకూడదని ప్రశ్నించిన సుప్రీంకోర్టు కాలనీలలోని వీధి కుక్కలకు ఆహారం పెడుతున్నందుకు స్థానికులు వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్పై విచారణ వీధి శునకాలకు ఆహారం పెట్టాలనుకునేవారు ప్రతి రోడ్డును ఉపయోగించుకుంటే మనుషులకు స్థలం ఎక్కడ ఉంటుందని ప్రశ్నించిన ధర్మాసనం శునకాలపై ప్రేమ ఉన్నవారు వాటిని తమ ఇంటికే తీసుకెళ్లి ఆహారం పెడితే ఎవరు ఆపుతారని అడిగిన సుప్రీం సంక్షేమ సంఘాలు, అపార్ట్మెంట్ ఓనర్ అసోసియేషన్లు తమ ప్రాంతంలోని శునకాలకు ఆహారం ఇవ్వడానికి అవసరమైన ఏర్పాట్లు చేసే బాధ్యత ఉంటుందని నోయిడాకు చెందిన ఓ వ్యక్తి అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ ఇందుకోసం ప్రజలు ఎక్కువగా రాకపోకలు సాగించని ప్రదేశాలలో కుక్కలకు ఫీడింగ్ పాయింట్లు ఏర్పాట్లు చేయాలని కోరిన పిటిషనర్.

## రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతున్న కూటమి ప్రభుత్వం

కొత్తపేట ఎమ్మెల్యే బండారు.





**ఆలమూరు,జూలై 16 (అఖండ భూమి న్యూస్):** కూటమి పాలనలో రాష్ట్రాభివృద్ధి పరుగులు పెడుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. బుధవారం ఆలమూరు మండలం చింతలూరు, సూర్యారావు పేట గ్రామాల్లో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం నుంచి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అధికారంలోకి రాగానే ఒకేసారి పింఛను మొత్తాన్ని రూ.1000 పెంచిన అంశాన్ని ప్రజలకు వివరించారు, తల్లికి వందనం పథకంలో ఇంటిలో ఉన్న పిల్లలందరికీ నగదు జమ చేసామన్నారు. ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ నగదు రైతుల ఖాతాల్లో జమ చేస్తామన్నారు. ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు అవుతుందని తెలిపారు.ప్రతీ ఒక్కరిని సమస్యలు ఏమైనా ఉంటే అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో సాగుతుందన్నారు. ఏడాదిలో జరిగిన అభివృద్ధిని మించిన అభివృద్ధి మరో నాలుగేళ్లలో జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. ప్రజాప్రభుత్వాన్ని ప్రతీ ఒక్కరూ ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,కూటమి నాయకులు,కార్యకర్తలు మరియు అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## చింతపల్లి అగ్రికల్చర్ పాలిటెక్నికల్ పై స్పందించిన నాయకులకు కృతజ్ఞతలు

కరాటే క్లబ్ చీఫ్ ఇన్ స్ట్రక్చర్ "బాకూరు పాండురాజు"




**కొయ్యూరు( చింతపల్లి) అల్లూరి జిల్లా జూలై 16 (అఖండ భూమి న్యూస్):** చింతపల్లి అగ్రికల్చర్ పాలిటెక్నికల్ కాలేజ్ యధావిధిగా కొనసాగించేందుకు అధికారులు నిర్ణయం తీసుకోవడం సంతోషకరమని ఇంటర్నేషనల్ కొఫుకాన్ కరాటే క్లబ్ చీఫ్ ఇన్ స్ట్రక్టర్ ఎగ్జామినల్ బాకూరు పాండురాజు అన్నారు. చింతపల్లి అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజ్ ను తరలిస్తున్నామని అధికారులు ప్రకటించిన నేపథ్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పసుపులేటి బాలరాజు పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు వేణు వెంటనే చొరవ తీసుకోవడంతో కాలేజీని ఎదవిధిగా అధికారులు ఉండేటట్లు నిర్ణయం తీసుకున్నారని అన్నారు . ఈ సంఘటనపై స్పందించిన గిరిజన ఉద్యోగ సంఘం నాయకులు యం. వెంకటరమణ గన్నెల మోహన్ తోపాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులకు గిరిజన సంఘాలకు ప్రత్యేకంగా కరాటే చీఫ్ఇన్ స్ట్రక్చర్ బాకూరు పాండురాజు కృతజ్ఞతలు తెలియజేశారు

## పుష్కర యర్రంపాలెం లిఫ్ట్ నుండి 13000 ఎకరాలకు సాగునీరు విడుదల చేసిన పుష్కర ప్రాజెక్టు కమిటీ చైర్మన్ అడబాల భాస్కరరావు





**కాకినాడ జిల్లా గండేపల్లి జూలై 16 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం య ర్రం పాలెం పుష్కర లిఫ్ట్ నుండి సుమారు 15 గ్రామాలకు 13000 ఎకరాలకు సార్వ పంట సాగు చేసుకునేందుకు పుష్కర ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ అడబాల భాస్కరరావు చేతుల మీదుగా నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ భాస్కరరావు మాట్లాడుతూ మెట్ట ప్రాంత భగీరథుడు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత, రైతు బాంధవుడు జ్యోతుల నెహ్రూ నాయకత్వంలో మెట్ట ప్రాంతానికి పుష్కర ఎత్తిపోతల పథకం తీసుకొచ్చి రైతులకు నీరందించిన ఘనత ఆయనకే చెందుతుందని తాళ్లూరులిఫ్ట్ ను 55 కోట్లతో సిమెంట్ పైపులు స్థానంలో ఐరన్ పైపులు వేసి మరమ్మతులు చేసేందుకు టెండర్లు కూడా పిలవడం జరిగిందని తొందర్లోనే పనులు ప్రారంభించడం జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నదాత సుఖీభవ తొందర్లోనే అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కుంచే రాజా, నాయకంపల్లి సొసైటీ చైర్మన్ పాలకుర్తి ఆదినారాయణ, నీటి డిస్ట్రిబ్యూషన్ కమిటీ అధ్యక్షులు పాలకుర్తి లక్ష్మీపతిరావు, డి ఈ మోహన్ రావు, జేఈలు హేమ సుందర్, సుధా, నీటి సంఘం సభ్యులు, ఉండవల్లి వీరభద్రరావు, తతిన నాగేశ్వరరావు, బిక్కిన వెంకట్రావు, సాయి కృష్ణ, భాస్కరరావు, రామచంద్రరావు, కుదప మురళి, వినోద్ కుమార్, సుబ్బారావు, నాయకంపల్లి టిడిపి అధ్యక్షులు ఉండవల్లి చంద్రశేఖర్, య ర్రంపాలెం టిడిపి అధ్యక్షులు ముత్యాల భాస్కరరావు, నాయకంపల్లి, సూరంపాలెం, యర్రంపాలెం, కాట్రావులపల్లి, కోటపాడు, ఆనూరు, మర్రిపూడి తదితర గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## మహిళా చట్టాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలి.-డి.ఎస్పీ మురళీమోహన్.



**ఆలమూరు,జూలై 16(అఖండ భూమి న్యూస్):** మహిళా చట్టాల పట్ల విద్యార్థి దశ నుంచి అవగాహన పెంపొందించుకోవాలని కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీమోహన్, రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్, ఎస్ఐ జి.నరేష్ లు సూచించారు. ఆలమూరు శ్రీ సిద్ధార్థ హైస్కూల్లో బుధవారం "మహిళలు సంరక్షణ" అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మీ బంగారు భవిష్యత్తు కోసం మీ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారని వాటిని నిర్లక్ష్యం చేయకుండా చదువుపై దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలకు చేరాలని వారు సూచించారు. మీరు స్కూలుకు వచ్చే దారిలో అనేకమంది మిమ్మల్ని పెడదారి పట్టించడానికి ప్రయత్నిస్తారని అటువంటివారిని పట్టించుకోకుండా మీ లక్ష్యం వైపు పయనించాలని వారు కోరారు. ముందుగా ప్రతి ఒక్కరూ అమ్మని గౌరవించడం నేర్చుకోవాలని అమ్మని గౌరవించిన ప్రతి ఒక్కరు మహిళల పట్ల గౌరవంగా వ్యవహరిస్తారని వారు తెలిపారు. స్కూల్ కి వచ్చే దారిలో మిమ్మల్ని ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే వారి సమాచారాన్ని పోలీసులకు అందజేస్తే మీ పేర్లను గోప్యంగా ఉంచి వారిపై చర్యలు తీసుకుంటామని వారు చెప్పారు. ఈ సమావేశంలో సిద్ధార్థ స్కూల్ ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మర్రిపాడు మండలంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పర్యటనలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**మర్రిపాడు జూలై 16 (అఖండ భూమి న్యూస్):** మర్రిపాడు మండలంలో 6 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మర్రిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నారై కొరపాటి ప్రియా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శంకర్ నేత్రాలయ వారి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తో కలిసి ప్రారంభించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డిమొబైల్ ఐ సర్జికల్ యూనిట్ బస్సులను ప్రారంభించిన మంత్రి ఆనం, ఎమ్మెల్యే సురేష్ పది రోజులపాటు నిర్వహించనున్న ఈ వైద్య శిబిరాన్ని స్థానిక గ్రామాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని మంచి కంటి చూపును పొందాలి : మంత్రి ఆనం మర్రిపాడు గ్రామంలో ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ కోసం 95 లక్షలతో జల్జీవన్ మిషన్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి ఆనం 8 సిమెంట్ రోడ్లకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన మంత్రి ఆనం

## సాలూరు మండలం తుండ గ్రామంలో జరిగిన ఇంటింటికి వంచినా బాబు, బాబు షూరిటీ అబద్దాలు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర



**పార్వతీపురం మన్యం జిల్లా ప్రతినిధి జూలై 16 (అఖండ భూమి న్యూస్):** దత్తమహేశ్వరరావు సాలూరు మండలం లో తొండ గ్రామంలో జరిగిన ఇంటింటికి వంచన బాబూ షూరిటీ - అబద్దాలు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర గారికి స్వాగతం పలుకుతున్న గిరిజన మహిళలు.

## పెళ్లిరోజు మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!

విశ్రాంతి డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మాశిలామణి, నిర్మల దంపతులకు, ఆశీర్వాదాలు అందించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!



**వింజమూరు జూలై 16 (అఖండ భూమి న్యూస్):** జిల్లాస్థాయిలో డి ఎం అండ్ హెచ్ ఓ గా బాధ్యతలు నిర్వహించి, వింజమూరులో చిన్నపిల్లల వైద్య నిపుణులుగా ప్రజా వైద్యశాలను ఏర్పాటు చేసి, నియోజకవర్గ స్థాయిలోనే కాకుండా చుట్టుపక్కల నియోజకవర్గాలలోని ప్రజలకు చిన్నపిల్లలకు, 24 గంటలు వైద్యం అందిస్తూ పేరు ప్రఖ్యాతలు ఘటించిన డాక్టర్ మాశిలామణి, నిర్మల దంపతుల పెళ్లిరోజు మహోత్సవాన్ని పురస్కరించుకొని, వింజమూరులోని వారి నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొని దంపతులకు ఆశీర్వాదాలు అందించారు. అనంతరం నియోజకవర్గంలోని ప్రభుత్వ వైద్యశాలలలో నిర్వహిస్తున్న వైద్య సేవలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించి, పేదలకు వైద్యం అందేలా చూడాలని తెలిపారు. అనంతరం డాక్టర్ కుటుంబ సభ్యుల తో మాట్లాడారు. డాక్టర్ కుమార్తె ప్రీతిక, తో మాట్లాడుతూ మీ నాన్న వలె డాక్టర్ చదివి మీ సేవలో తిరిగి మెట్ట వాసులకు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బంధుమిత్రులు తదితరులు ఉన్నారు.

## ప్రత్తిపాటి ఆదేశాలతో పార్టీలకు అతీతంగా వార్డుల్లో అభివృద్ధి :...మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని



**చిలకలూరిపేట జూలై 16 (అఖండ భూమి న్యూస్):** స్థానిక పురపాలక సంఘ పరిధిలోనీ వివిధ వార్డులలో జరుగుతున్న అభివృద్ధి పనులు,మరియ మంచినీటి సరఫరా పై ప్రజల నుంచి వచ్చిన విన్నతలను స్వయంగా ఆయా ప్రాంతాలకు వెళ్లి పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు గౌరవనీయులు ప్రత్తిపాటి పుల్లారావు గారు పట్టణాభివృద్ధి పై జరిపే ప్రతి సమీక్ష సమావేశంలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది.ఆయా సమీక్ష సమావేశాలకు కొంతమంది కౌన్సిల్ సభ్యులు హాజరైన హాజరు కాక పోయిన పార్టీలకు అతీతంగా రాగద్వేషాలకు పోకుండా, ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని వారి ఆదేశానుసారం పట్టణ ప్రాంతాల్లో ఉన్న అన్ని వార్డుల పరిధిలో పార్టీలకు అతీతంగా రోడ్లు , డ్రైనేజీలు, కల్వర్టులు, పైపు లైన్ మరమ్మతులు. నూతన పైపు లైన్ నిర్మాణాలు చేపట్టటం జరుగుతుందని తెలిపారు.దాంట్లో భాగంగానే వార్డుల్లో పర్యటించి జరుగుతున్న పనులను. అదే విధముగా వార్డుల పరిధిలో ఇంకేమైనా సమస్యలు ఉన్నాయో.స్థానిక నాయకులను సంప్రదించి వాటి కృషి చేయాలని ఎమ్మెల్యే ఆదేశాలతో 9,11 వార్డులలో పర్యటిస్తున్నట్లు తెలిపారు.ఆయా పర్యటనలో వారి వెంట మున్సిపల్ ఏ ఈ మణి కుమార్.టీడీపీ నాయకులు బెజ్జం రవి.దాసు. ఫ్రాన్సిస్.తదితరులు ఉన్నారు

## మి సేవలు వైస్సార్సీపీ కి అవసరం: మాజీ సీఎం జగన్



**తాడిపత్రి ( ఎబి నెట్వర్క్ జూలై 16 (అఖండ భూమి న్యూస్):** నీలాంటి విలువైన వ్యక్తులు సేవలు పార్టీకి అవసరం. రూపాయి డాక్టర్ తో వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి. నీలాంటి వ్యక్తుల విలువైన సేవలు ప్రస్తుత పరిస్థితుల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అవసరమని రూపాయి డాక్టర్ చామల వెంకట అనిల్ ప్రసాద్ రెడ్డి తో వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో డాక్టర్ చామల వెంకట అనిల్ ప్రసాద్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య జిల్లా రాజకీయాలపై కొద్దిసేపు సుదీర్ఘ ఆసక్తికర చర్చలు జరిగాయి. గతంలో టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేసిన అనుభవాన్ని, పరిచయాలను ఉపయోగించి పార్టీని మరింత బలోపేతం చేయాలని రూపాయి డాక్టర్లకు వైయస్ జగన్మోహన్ రెడ్డి సూచించారు. సాధ్యమైనంత త్వరలోపార్టీలో సముచితమైన స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు రూపాయి డాక్టర్ పేర్కొన్నారు .

## సచివాలయ ఉద్యోగి న ఘనంగా సన్మానించిన గ్రామస్తులు



**సీతారాంపురం జూలై 16 (అఖండ భూమి న్యూస్):** సీతారామపురం మండలంలోని అయ్యవారిపల్లె రైతు సేవా కేంద్రం యందు పనిచేస్తున్న సరస్వతి నరేంద్ర రాజు అనే ఉద్యోగిని ఆయన రైతులకు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ గ్రామస్తులు, పలువురు నాయకులు ఘనంగా సాలువాలు కప్పి సత్కరించారు, ఈయన సాధారణ బదిలీల భాగంగా కొండాపురం మండలం సాయి పేటకు బదిలీ కావడం జరిగినది, గత ఐదు సంవత్సరాలుగా అయ్యవారిపల్లి రైతు సేవ కేంద్రంలో రైతులకు సేవలు అందిస్తూ నిరంతరం అందుబాటులో ఉంటూ, వారికి తగిన సూచనలు, సలహాలు ఇస్తూ వారు పండించిన పంటలు దిగుబడి అధికంగా ఉండే విధంగా వారికి తగు సేవలు అందించారు, అదేవిధంగా వింజమూరు మండలంలో వీహెచ్ఏ గా పనిచేస్తున్న ఓంకారం వెంకట భరత్, అయ్యవారిపల్లి రైతు సేవ కేంద్రం కు బదిలీ అయ్యారు, ఈ కార్యక్రమంలో పొలం గారి పల్లి సర్పంచ్ ముత్తుకూరు వెంకటసుబ్బయ్య, అయ్యవారిపల్లి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పిన్ని బోయిన రమణయ్య, ఏ హెచ్ ఏ ఎస్ శ్వేత, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు

## రౌతులపూడి వైసిపి మండల పార్టీ కన్వీనర్ ని పరామర్శించిన ముద్రగడ గిరి



**రౌతులపూడి జూలై 16 (అఖండ భూమి న్యూస్):** రౌతులపూడి మండల వైసీపీ కన్వీనర్ చింతకాయల వీర వెంకట సత్యనారాయణ ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధపడడంతో వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు బుధవారం కాకినాడ ట్రస్ట్ ఆసుపత్రిలో సత్యనారాయణ ను పరామర్శించారు. సత్యనారాయణ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సత్యనారాయణ ఆరోగ్య పరిస్థితి ని వైద్యులును అడిగి తెలుకొని సత్యనారాయణ కు మెరుగైనవైద్యం అందించాలని ముద్రగడ గిరిబాబు కోరారు. సత్యనారాయణ త్వరగా కోలుకోవాలని భగవంతుణ్ణి ప్రార్థించారు

## నాతవరం మండలంలో పలు గ్రామాలలో విష జ్వరాలపై స్పందించిన అయ్యన్న



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూలై 16 (అఖండ భూమి న్యూస్):** నాతవరం మండలం పరిధిలో డియర్ వరం గుమ్మడికొండ చమ్మచంట మాధవ నగరం నాతవరం గ్రామాలలో గత కొన్ని రోజులుగా గ్రామ ప్రజలు మిస్ జ్వరాలు ప్రభావంతో తీవ్ర అస్వస్థత కు గురవుతున్నారు ఈ విషయాన్ని తెలుసుకున్న గౌరవ ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు తక్షణమే స్పందించి గ్రామాలలో నెలకొన్న ఆరోగ్య సమస్యలపై సమాచారం అందిన వెంటనే ఆయన వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో సంప్రదించి నాతవరం మండలంలో బుధవారం మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరిగింది ప్రతి ఇంటికి వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన ఔషధములు పంపిణీ చేశారు ఈ మెడికల్ క్యాంపు లో పాల్గొన్న డిఎం హెచ్ ఓ హైమావతి డిప్యూటీ డిఎం హెచ్ ఓ డాక్టర్ వీర జ్యోతి డిపిఎమ్ఓ డాక్టర్ ప్రశాంతి ఎమ్మార్వో ఏ వేణుగోపాల్ డీఈఓ డాక్టర్ చంద్రశేఖర్ డాక్టర్ ఎస్తేరు రాణి చంటి వైద్యాధికారులు మెడికల్ సిబ్బంది యువత మహిళలు వృద్ధులు పాల్గొన్నారు నాతవరం మండలం తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ మాజీ ఎంపీపీ పార్కులు కొండబాబు తెలుగుదేశం పార్టీ నాతవరం మండలం యువజన విభాగం అధ్యక్షులు శెట్టి లావ చింతకాయల పెద్ది నాయుడు ఇనపసప్పల సత్యవతి పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# ఘనంగారాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు

ఆశీస్సులు అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్





**కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 16 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం రామవరం గ్రామానికి చెందిన రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు రామవరం ఆయన స్వగృహం నందు అభిమానులకు కోలాహలం మధ్య అంగరంగ వైభవంగా జరిగాయి. జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు సోషల్ మీడియా ద్వారా, ఫోన్ ద్వారా, వ్యక్తిగతంగా ఆయనని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రామవరం గ్రామ ప్రజలు పూలమాలలతో ముంచెత్తి భారీ బాణాసంచా కాల్పులతో, జ్ఞాపికలు అందిస్తూ ఆనందోత్సాహాల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి వైభవంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నన్ను ఎప్పుడు తమ కన్న బిడ్డల ఆదరాభిమానాలు చూపిస్తూ ఇంతటి ప్రేమానురాగాలు అందజేస్తున్న రామవరం గ్రామ ప్రజలందరికీ రుణపడి ఉంటానని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాండ్రంగి రాంబాబు, కర్రీ రామచంద్ర రెడ్డి, కింగం రమణ, భూపాలపట్నం ప్రసాద్, కాకినాడ జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి బో దిరెడ్ల సుబ్బారావు, కిర్లంపూడి మండలం తెలుగు యువత అధ్యక్షులు గండే కాశీ విశ్వనాథ్, జగ్గంపేట మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు బొడ్డేటి సుమన్, అధిక సంఖ్యలో రామవరం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డులో దశాబ్దాల చరిత్రగల చెట్ల నరికివేత

ఒకవైపు మొక్కలు పెంచాలని, చెట్ల ను సంరక్షించాలని ప్రభుత్వ నినాదం

మరోవైపు పచ్చని చెట్లను నరికివేసి వల్లకాడుగా మార్చిన అధికారి

కలప అక్రమంగా తరలింపు...

చెట్లు కొట్టినందుకు డబ్బులు ఏమి ఇవ్వలేదు ఫ్రీగా తీసుకు వెళ్ళమన్నాను: మార్కెట్ యార్డ్ సెక్రటరీ

**చిలకలూరిపేట జూలై 16 (అఖండ భూమి న్యూస్):** మానవ మనుగడ, సర్వజీవుల సుఖజీవనానికి వృక్షసంపదను రక్షించాలని వేదాలు, పురాణాలు ఘోషిస్తున్నాయి. వృక్షాలను దేవతలుగా పూజించి, ఆదరించే సంస్కృతి మనది. 'వృక్షో రక్షతి రక్షితః' అన్న వేదసూక్తి అందరూ అర్థం చేసుకొని చిన్నతనం నుంచే మొక్కలు, చెట్ల పెంపకం గురించి అవగాహన కల్పిస్తూ ప్రకృతి రక్షణకు పూనుకుంటున్నాం. మరో వైపు ప్రభుత్వం మొక్కలు నాటండి.. చెట్లను పరిరక్షించండి అంటూ చెట్ల పరిరక్షణకు చర్యలు తీసుకుంటుంటే ఓ ప్రభుత్వాధికారి చెట్లను నరకండి.. వాటిని తొలగించండి అంటూ ఇందుకు విరుద్ధమైన నినాదంలో ముందుకు సాగటం విశేషం.



**దశాబ్దాల చరిత్ర గల చెట్లుపై వేటు..**

చిలకలూరిపేట పాత మార్కెట్ యార్డులో దశాబ్దాల చరిత్ర గల పెద్ద చెట్లు ఉంటాయి. వివిధ కార్యక్రమాల నిమిత్తం యార్డుకు వచ్చిన రైతులు, సందర్శకులు ఈ చెట్ల నీడనే సేదతీరేవారు. ప్రభుత్వాలు మారినా, వివిధ పాలక వర్గాలు ఏర్పాటైనా చెట్ల ప్రాముఖ్యత తెలిసిన వారు చెట్ల జోలికివెళ్లలేదు. ఎండాకాలంలో చెట్ల వల్ల ఈ ప్రాంగణంలో ఉన్న పలు కార్యాలయాలకు ప్రకృతి గాలి అందేది. ఇంతటి ప్రాముఖ్యం గల చెట్లను మార్కెట్ ముఖ్య కార్యదర్శి ఒక్క నోటి మాటతో వేటు వేశారు.

**చెట్లు కొట్టినందుకు డబ్బులు ఏమి ఇవ్వలేదు ఫ్రీగా తీసుకు వెళ్ళమన్నాను: మార్కెట్ యార్డ్ సెక్రటరీ**

దశాబ్దాల చరిత్ర గల సుమారు 20పచ్చని చెట్లను నామ రూపాలులేకుండా చేసేశాడు. ఇలా ఎందుకు చేస్తున్నావని అడిగితే మార్కెట్‌యార్డులో పలు భవనాలపై చెట్లువాలి వాటికి ప్రమాదంగా మారాయని సమాధానం చెబుతున్నాడు. భవనాలపై చెట్ల కొమ్మలు వాలి ఉంటే కొమ్మలు నరికి వేయాలి కాని చెట్లను నరికివేయడం వెనుక ఉన్న కుటంత్రం ఏమిటో విచారణలో గాని తెలియదు. మరోక విషయం ఏమిటంటే చెట్ల నరికివేత విషయం ఉన్నతాధికారులకు నివేదించారా.. కనీసం స్థానిక ఎమ్మెల్యే దృష్టికి అయినా తీసుకువెళ్లారా..? అన్న ప్రశ్నలకు సమాధానాలు రావల్సి ఉంది. ఎవరి ప్రమేయంతో చెట్లను నరికి వేశారన్న విషయంపై కూడా స్పష్టత రావాల్సి ఉంది. మరోవైపు చెట్లను నరికిన తరవాత వాటిని ఎక్కడకి చేర్చారంటే కూడా వారు చెట్లను నరికారని, ఉచితంగానే చెట్ల కలపను వారినే తీసుకొని వెళ్లాలని తానే చెప్పానని సమాధానం చెప్పటం తనది కాని వాటిని ఉచితంగా అందజేసే ఉదారత స్పష్టమౌతుంది. దశాబ్దాల చరిత్ర ఉన్న చెట్లను తొలగింపుకు ఎందుకు నిర్ణయించారు? కలపను అక్రమంగా ఎందుకు తరలించారు? ఇందంతా ఎవరికి సమాచారం ఇవ్వకుండా రహస్యంగా ఎందుకు చేశారు? అన్న ప్రశ్నలకు ఈ అధికారి సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని వృక్ష ప్రేమికులు డిమాండ్ చేస్తున్నారు.

# మెట్ట ప్రాంత యువత భవిష్యత్తు కోసం మెగా జాబ్ మేళా..!

మర్రిపాడులో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి ఆనం, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్..

**మర్రిపాడు జూలై 16 (అఖండ భూమి న్యూస్):** మెట్ట ప్రాంతాలైన ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లోని నిరుద్యోగ యువత బంగారు భవిష్యత్తు కోసం మెగా జాబ్ మేళా ను నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం మర్రిపాడు మండలంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తో కలిసి సుమారు 5 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మంత్రి ఆనం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపకులు చేశారు. తొలుత మర్రిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నారై కొర్రపాటి ప్రియ దంపతుల సహకారంతో ఏర్పాటుచేసిన శంకర్ నేత్రాలయ వారి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని , మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ బస్సులను మంత్రి ఆనం, ఎమ్మెల్యే సురేష్ ప్రారంభించారు. పది రోజులపాటు నిర్వహించనున్న ఈ వైద్య శిబిరాన్ని స్థానిక గ్రామాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని మంచి కంటి చూపును పొందాలని సూచించారు. అనంతరం మర్రిపాడు గ్రామంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తో కలిసి ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ కోసం 95 లక్షలతో జల్జీవన్ మిషన్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. 8 సిమెంట్ రోడ్లకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. మర్రిపాడు లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో రూ. 2.54 కోట్లతో అదనపు తరగతి గదులు, మౌలిక వసతుల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. మర్రిపాడు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ, కోల్డ్ స్టోరేజీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనల మేరకు యువతకు పెద్దఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 1, 2 తేదీల్లో ఆత్మకూరులోని ఆంధ్ర ఇంజనీరింగ్ కాలేజీలో మెగా జాబ్ మేళాకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ఇప్పటికే సుమారు 30 జాతీయ స్థాయి కంపెనీలు జాబ్ మేళాకు హాజరయ్యేందుకు నమోదు చేసుకున్నట్లు చెప్పారు. మరో 20 కంపెనీలు కూడా పాల్గొంటాయని మంత్రి స్పష్టం చేశారు. స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వెబ్సైట్లో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువత తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మంత్రి సూచించారు. జాబ్ మేళాలో అభ్యర్థుల అర్హతల మేరకు తక్షణమే సుమారు 1400 వరకు ఉద్యోగాలను ఇచ్చేందుకు కంపెనీలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. ఐటిఐ,



పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ చదివిన యువత అందరూ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. అనంతరం జాబ్ మేళా రిజిస్ట్రేషన్లకు సంబంధించి క్యూఆర్ కోడ్ ను మంత్రి ఆవిష్కరించారు. మంత్రి ఎమ్మెల్యే పర్యటనలో ఆర్డీవో పావని, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, సమగ్ర శిక్ష ఏపీసి వెంకటసుబ్బయ్య, సోమశిల ఎస్ఈ వెంకటరమణారెడ్డి, సీడాప్ అధికారి హైమావతి, తాసిల్దార్ అనిల్, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ.ఏర్పాటు



**సీతారాంపురం జూలై 16 (అఖండ భూమి న్యూస్):** కడపలో జరిగిన రాష్ట్ర మహాసభల సందర్భంగా రాష్ట్ర కమిటీ లోకి జిల్లా కమిటీలో వివిధ హోదాలలో పనిచేసిన వారిని గుర్తించి ఈనెల 13న కుమ్మిత శ్రీనివాసులు రెడ్డిని రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు, ఈయన జిల్లా కమిటీలలో వివిధ హోదాలలో పనిచేసిన అనుభవం ఉన్న కారణంగా ఈ పదవి దక్కినది, అలాగే గౌరవ అధ్యక్షుడిగా డాక్టర్ జి, సుధాకర్ రెడ్డి, ఆత్మకూరు ఉపాధ్యక్షుడిగా వి, చక్రపాణి, కార్యదర్శిగా ఏ, వి. గీతాంజలి, సలహా మండలి న్యాయశాఖ ఆరోగ్య సబ్ కమిటీ సభ్యులుగా కె.వి శేషారెడ్డి లాయర్ ఎం, శివ పార్వతి, వి, వేణుగోపాల్ సభ్యులుగా పి, బాలకోటేశ్వరరావు, షేక్ గౌస్ బాషా లను ఎన్నుకున్నారు, ఈ నూతన కమిటీ సీతారామపురం మండల జన విజ్ఞాన వేదిక శాఖ విజ్ఞాన వందనాలతో పత్రిక ప్రకటన తెలియజేయడమైనది, ఈ సందర్భంగా జనజ్ఞాన వేదిక సీతారామపురం మండల శాఖ అధ్యక్షుడు టి, శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శి చలపతి, జన విజ్ఞాన వేదిక నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షుడు బసిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి విజ్ఞాన వందనాలు తెలిపారు,,,,,,,,

## శబాష్ కరాటే క్లబ్ చీఫ్ ఇన్ "బాకూరు పాండురాజు "

కమాండెంట్ నీరజ్ కుమార్ ప్రశంసలు



**కొయ్యూరు (పాడేరు) అల్లూరి జిల్లా జూలై 16 (అఖండ భూమి న్యూస్):** ఉత్తరాంధ్ర ప్రాంతాలతోపాటు గిరిజన ప్రాంత ఇలవేల్పు అయినా శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మను బుధవారం దర్శించుకోవడం ఎంతో ఆనందాన్నిచ్చిందని విశాఖపట్నం ఎన్సిసి ఆర్మీ లెఫ్టినెంట్ కర్నల్ కమాండెంట్ నీరజ్ కుమార్ అభిప్రాయపడ్డారు ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు గిరిజన ప్రాంత యువతకు ఇంటర్నేషనల్ కరాటే క్లబ్ చీఫ్ ఇన్ స్ట్రక్చర్ బాకూరు పాండురాజు కరాటే శిక్షణ ఇస్తూ జాతీయ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనే విధంగా చేస్తూ అనేక సేవా కార్యక్రమా లు చేస్తున్నారని విషయాన్ని కమాండెంట్ కు వివరించడంతో పాండురాజును ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కమాండెంట్ నీరజ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో గిరిజన యువతకు మరింత ప్రోత్సాహం అందించి ఉన్నత శిఖరాలకు ఎదిగే విధంగా మరింతగా ప్రోత్సాహకాలు అందించాలని ఈ సందర్భంగా సూచించారు

## పి ఎం జన్మన్ గృహాలు వేగంగా పనులు పూర్తి చెయ్యాలి



**జి.మాడుగుల, జూలై 16 (అఖండ భూమి న్యూస్):** పి ఎం జన్మన్ గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చెయ్యాలని, హౌసింగ్ ప్రాజెక్ట్ అధికారి బాబు నాయక్ అన్నారు. బుధవారం మండలంలో సింగర్భ పంచాయతీ పులగొంది గ్రామంలో ఆకస్మిక ఆయన పర్యటించి లబ్ధి దారులతో మాట్లాడారు. మండలంలో 25 95గృహాలు మాత్రమే పనులు ప్రారంభించారని, ఇంకా 8470 గృహాలు పనులు ప్రారంభించడం లేదని ఆయన తెలిపారు. పి ఏం జన్మన్ గృహాల నిర్మాణానికి 45 కోట్లు మంజూరు అయ్యిందని, వాచ్ ఏడాది మా4చి నాటికి పథకం పూర్తి అవుతుందని లబ్ధి దారులకు తెలిపారు. లబ్ధి ధరలు వెంటనే గృహ నిర్మాణ పనులు పూర్తి చెయ్యాలని ఆయన సూచించారు. ఈ కార్య క్రమంలో ఏ ఈ ఈశ్వర్ రావు, వర్క్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

## దేవగుప్తం సొసైటీ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన శ్రీ వేగిరాజు వెంకట సత్యనారాయణ రాజు





**అల్లవరం జూలై 16 (అఖండ భూమి న్యూస్):** దేవగుప్తం సొసైటీ అధ్యక్షులుగా వేగిరాజు వెంకట సత్యనారాయణ రాజు బుధవారం 8:30 ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ వికలాంగుల మరియు సీనియర్ సిటిజన్ సంక్షేమ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ,స్థానిక ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు , వేగిరాజు వెంకట సత్యనారాయణ రాజుకు పూలమాలలు వేసి దుశస్వాలు కప్పి అభినందించి శుభాకాంక్షలు తెలిపినారు. సొసైటీ డైరెక్టర్లుగా చిట్టూరి శ్రీనివాస్, నల్లా నాగరాజు, ప్రమాణస్వీకారం చేసినారు ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు తెలుగుదేశం సీనియర్ నాయకులు శ్రీ మెట్ల రమణబాబు ,అముద చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, దేశం శెట్టి లక్ష్మీనారాయణ, బండి గుప్తపు పాండురంగారావు, స్థానిక సర్పంచ్ సాధనాల వెంకట్రావు ,జంగా బుజ్జి , కంకిపాటి గోపి ,కల్వకొలను తాతాజీ, లింగోలు పండు, పోతుల సుభాష్ చంద్రబోస్, మాకే కృష్ణమూర్తి ,యాళ్ల సతీష్ , దేశంశెట్టి లక్ష్మీనారాయణ,నేతాజీ, గున్నిశెట్టి చినబాబు, కంకిపాటి వీరబాబు, లింగోలు పండు , డాక్టర్ నాగ మానస , అయితా బత్తుల అజయ్, రొక్కల నాగేశ్వరరావు, పోతుల నాగరాజు, ముత్తా బత్తుల రాంబాబు, శ్రీ పోతుల నాగలక్ష్మి అప్పారావు, పోతుమూడి సురేష్, అధిక సంఖ్యలో కూటమి నాయకులు ప్రమాణస్వీకారానికి పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ పాలనలోనే ప్రజలు ప్రశాంత జీవనం

## బిజెపి కాకినాడ జిల్లా పూర్వ అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్..



**శంఖవరం జూలై 16 (అఖండ భూమి న్యూస్):** దేశంలోనూ, రాష్ట్రంలోనూ ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల పాలనలో ప్రజలు ప్రశాంత జీవనం సాగిస్తున్నారని బిజెపి కాకినాడ జిల్లా పూర్వ అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్ అన్నారు. మండల కేంద్రం శంఖవరంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో బిజెపి కాకినాడ జిల్లా పూర్వ అధ్యక్షుడు రామ్ కుమార్ బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రామ్ కుమార్ మాట్లాడుతూ తాను 2018లో బిజెపిలో సభ్యత్వం తీసుకున్నానని, నాటి నుండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నానని, దీనితో తనకు ప్రతిపాడు నియోజకవర్గం పార్టీ ఇన్చార్జ్ గాను, కాకినాడ జిల్లా అధ్యక్షునిగాను రాష్ట్ర అధ్యక్షులు కన్నా లక్ష్మీనారాయణ, సోము వీర్రాజు, దగ్గుబాటి పురందేశ్వరి ల పదవి కాలంలో పని చేశానన్నారు. ప్రస్తుత పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పార్టీ కోసం అవిశ్రాంతం కృషి చేసే వ్యక్తి అన్నారు. పార్టీని గ్రామ, మండల, జిల్లా స్థాయి నాయకులు, ప్రజల సహకారంతో పార్టీని బలోపేతం చేయడమే తన ముఖ్య ఉద్దేశమన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దిగ్విజయంగా అమలు చేస్తూ, ఏడాది పాలన పూర్తి చేసుకొందని, సంక్షేమ పాలన అందిస్తున్న ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభకు శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ఏడాదిలోనే రహదారులను నిర్మించిందని, రైతుల శ్రేయస్సుకై పంట కాలువల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ప్రస్తుత సమాజంలో రాజకీయ నాయకులు సేవాభావం అలవర్చుకోవాలని సూచించారు. బిజెపి బలోపేతం దిశగా గ్రామ, మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గ్రామీణ స్థాయిల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సాధించి, వాటి పరిష్కార దశగా బిజెపి కార్యకర్తలతో చర్చించి, స్థానిక అధికారులు, కూటమి ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్తానన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మైనింగ్, గ్రావెల్ తరలిస్తున్న టిప్పర్లు ఇష్టానుసారంగా తిరగడం వల్ల నూతనంగా వేసిన ఆర్ అండ్ బి రహదారి కూడా ధ్వంసం అవుతుందని, వీటిపై నియంత్రణ అవసరం అన్నారు. విద్యార్థులు పాఠశాలకు వెళ్లే సమయంలో టిప్పర్లను నిలుపుదల చేయాలన్నారు. వీటిపై ఇప్పటికే ఆర్ అండ్ బి అధికారులకు ఫిర్యాదు చేశామని, వారిలో ఇంకా స్పందన రాలేదన్నారు. శంఖవరం మండలంలోని గిరిజన గ్రామాల్లో తిరుమల తిరుపతి దేవస్థానం సహకారంతో రామాలయాల నిర్మాణం చేపట్టామని, తన సేవా సంస్థ వందేమాతరం ఫౌండేషన్ ద్వారా యువతను ప్రోత్సహించే విధంగా క్రికెట్ కిట్లు, వాలీబాల్ కిట్లు అందించినట్లు పేర్కొన్నారు. గత వైసిపి పాలనలో ప్రజలకు డబ్బులు ఇస్తే చాలు ఏమైనా చేసుకోవచ్చనే రీతిలో హింసాత్మకంగా, దారుణంగా పాలన సాగించారన్నారు. ప్రజలు జాతీయ భావం కలిగిన మంచి పార్టీని, నాయకులను ఎన్నుకున్నప్పుడే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతాయన్నారు. వీటిని పునికి పుచ్చుకున్నదే భారతీయ జనతా పార్టీ అని రామ్ కుమార్ అన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి, తాగు నీరు, విద్యుత్, రహదార్లు, సంక్షేమ పథకాలు వంటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, వీటిపై ఎప్పటికప్పుడు కూటమి నేతలతో సమీక్ష చేస్తామన్నారు. కార్యక్రమంలో బిజెపి నేతలు సోము సత్తిబాబు, పడాల నానాజీ, నక్కా కృష్ణమూర్తి, బాలేపల్లి చక్రి, కోరుమిల్లి శ్రీనివాసరావు, వై అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

# అధికారం కోసం అడ్డగోలుగా హామీలిచ్చిన జగన్..

# ముఖ్యమంత్రి కుర్చీ దక్కగానే ప్రజల నోట్లో మట్టికొట్టాడు : ప్రత్తిపాటి

- ఏడాదిలో 80శాతం పైగా హామీలు అమలుచేసిన చంద్రబాబును ప్రశ్నించే అర్హత, స్థాయి, ఐదేళ్లలో ఒక్క హామీని పూర్తిగా నెరవేర్చని జగన్ కు లేవు.
- చెప్పింది విస్మరించడం జగన్ నైజమైతే... చెప్పినవే కాదు.. ఇంకా చేస్తానని ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లి చెప్పడం చంద్రబాబు మేనరిజం.
- హామీల అమల్లో జగన్ ఐదేళ్ల పాటు.. ఏటిమల్లన్న... బోడి మల్లన్న సామెతనే నిజం చేశాడు.
- ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపించి, ముఖ్యమంత్రి అయ్యాక ముఖం చాటేశాడు.
- హామీపై ప్రశ్నించిన ఉపాధ్యాయులు, ఉద్యోగులపై కక్షసాధింపులకు పాల్పడి.. కేసులతో వేధించాడు.



**చిలకలూరిపేట జూలై 16 (అఖండ భూమి న్యూస్):** ఏం చేసైనా.. ప్రజల్ని ఎంతగా మోసగించైనా, ఏ విధంగా ఏమార్చైనా సరే ముఖ్యమంత్రి కావాలన్న దురాశతో జగన్ 2019లో ప్రజలకు అడ్డగోలుగా హామీలిచ్చాడు. ఏ ఊరికి వెళ్తే.. అక్కడి సమస్య పరిష్కరిస్తానన్నాడు. కొన్నిచోట్ల ప్రజలు అడగకుండానే వారి మెప్పుకోసం నోటికి పనిచెప్పాడు. తీరా అధికారం దక్కగానే హామీలన్నింటినీ కట్టగట్టి తాడేపల్లి ప్యాలెస్ లో అటకెక్కించాడు. అలాంటి వ్యక్తి నేడు నిస్సిగ్గుగా 80శాతం హామీలు అమలుచేసిన చంద్రబాబును హామీలపై ప్రశ్నిస్తున్నాడు. ఏరుదాటే దాక... ఏటిమల్లన్న. దాటాక బోడి మల్లన్న అన్నట్లుగా 2019 ఎన్నికల వేళ ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపించిన జగన్.. ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోగానే.. వారికి ముఖం చాటేశాడు. ఎక్కడ తాను చెప్పిన వాటిపై తనను నిలదీస్తారోనన్న భయంతో పరదాలు.. పోలీసు పహారాల మధ్య దాక్కొని పాలన చేశాడు. చంద్రబాబు 143 హామీలిచ్చాడని అబద్ధాలాడుతున్న జగన్.. ముందు తాను ప్రజలకు చెప్పిన హామీలపై మాట్లాడాలి. హామీలు విస్మరించి ప్రజల్ని వంచించడం జగన్ నైజమైతే... చెప్పినవే కాదు.. ఇంకా ఎన్నో చేస్తానని నేరుగా ప్రజల్లోకి వెళ్లి చెప్పడం చంద్రబాబు మేనరిజం.

**ఇచ్చిన హామీలు వందలు.. అమలుచేసిందేమో అరాకొర..**

వారంలో సీపీఎస్ రద్దన్నాడు.. హామీపై ప్రశ్నించిన ఉద్యోగులు, ఉపాధ్యాయులపై కక్షసాధింపులకు పాల్పడ్డాడు.. దశలవారీగా మద్యాన్ని నిషేధిస్తానన్నాడు... చివరకు కల్తీమద్యం అమ్మి ఆడబిడ్డల తాళిబొట్లు తెంచాడు. 45 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు పింఛన్ ఇస్తానని... వంచించాడు. 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ అని... నిరుద్యోగుల నోట్లో మట్టికొట్టాడు. ఏటా మెగా డీఎస్సీ అమలు చేస్తానని చెప్పి...ఆశావహుల ఆశలపై నీళ్లుచల్లాడు. ప్రతి ఊరిలో మినరల్ వాటర్ ప్లాంట్ పెడతానని.. చంద్రబాబు ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ సుజల స్రవంతి ప్లాంట్లు మూసేయించాడు. 5ఏళ్లలో 30 లక్షల ఇళ్లు కట్టిస్తానని మాటిచ్చి.. టీడీపీ కట్టించిన టిడ్కో ఇళ్లకు రంగులేసి పాడుపెట్టాడు. కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్ని మారుస్తానని చెప్పి.. సర్కార్ దవాఖానాల్లో దూది...సిరంజీలు కూడా లేకుండా చేశాడు. చివరకు కరోనా సమయంలో ఆక్సిజన్ అందించలేని జగన్ అసమర్థత లక్షలాది చావులకు కారణమైంది. ఎన్నిలక్షల అయినా ప్రభుత్వమే భరించి పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తుందని ఊదరగొట్టి.. చివరకు ఆరోగ్యశ్రీ బకాయిలు బాకీ పెట్టి.. ఆసుపత్రుల ఎదుట వైద్యసేవలు బంద్ అని బోర్డులు పెట్టించాడు. డ్వాక్రా రుణాలన్నీ మాఫీ చేస్తానని చెప్పి.. ఆఖరికి స్వయం సహాయక సంఘ సభ్యులు దాచుకున్న సొమ్మును దిగమింగాడు. ప్రతి మండలానికో వృద్ధాశ్రమం కట్టిస్తానని చివరకు తన తల్లినే ఇంటినుంచి గెంటేశాడు. ఇలా చెప్పుకుంటూ పోతే జగన్ ఇచ్చిన హామీల జాబితా కొండవీటి చాంతాడునే మించిపోతుంది. వందలాది హామీలిచ్చి... అరకొరా అమలుచేసి, రాష్ట్రప్రజల్ని మోసగించిన గొప్ప మోసగాడిగా జగన్ చరిత్రలో నిలిచిపోతాడు.

**రైతులకిచ్చిన హామీల్లో ఒక్కటీ నెరవేర్చనందుకు, తప్పు ఒప్పుకొని జగన్ తక్షణమే వారికి క్షమాపణ చెప్పాలి**

నియోజకవర్గానికో కోల్డ్ స్టోరేజ్ నిర్మిస్తానని.. రైతుల ఉత్పత్తులకే ధరలేకుండా చేశాడు. రైతులకు పగటిపూట నాణ్యమైన 9 గంటల విద్యుత్ ఉచితంగా ఇస్తానని చెప్పి.. ఎఫ్.పీ.పీ.సీ.. సర్ .. ట్రూఅప్ ఛార్జీల పేరుతో బిల్లులభారం మోపాడు. రూ.4వేలకోట్లతో ఏర్పాటుచేస్తానన్న ప్రకృతి విపత్తుల సహాయ నిధి, రూ.3వేల కోట్ల ధరల స్థిరీకరణ నిధి, గ్యారంటీగా గిట్టుబాటు ధర కల్పన, ఉచిత బోర్లు వేయిస్తానన్న హామీలపై జగన్ ముందు రాష్ట్ర రైతాంగానికి సమాధానం చెప్పాలి. పోలవరం, వెలిగొండ. గుండ్రేవుల, గుండ్లకమ్మ, రాళ్లపాడు, సోమశిల కాలువ, ఎత్తిపోతల పథకాలు ఎందుకు పూర్తిచేయలేదో, రైతులకు ఇచ్చిన హామీల్లో ఒక్కటీ ఎందుకు సక్రమంగా నెరవేర్చలేదో వారికి వివరణ ఇచ్చి, చేయలేకపోయానని తప్పు ఒప్పుకొని జగన్ వారికి క్షమాపణ చెప్పాలి. హామీలివ్వడమే తెలిసిన వ్యక్తి జగన్.. ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వనివి కూడా అమలుచేసి ఇంకా చేస్తానని ధైర్యంగా చెబుతున్న నాయకుడు చంద్రబాబు. గతంలో హామీల అమలుపై టీడీపీ నేతలు ఎప్పుడు ప్రశ్నించినా.. "ఐదేళ్లు అధికారంలో ఉంటాం..ఎప్పుడైనా అమలు చేస్తాం" అన్న జగన్ రెడ్డి.. వైసీపీ నేతలు ఇప్పుడు బుద్ధిలేకుండా ఏడాదిలో 80శాతం హామీలు అమలచేసిన చంద్రబాబును, కూటమిప్రభుత్వాన్ని ఏ ముఖం పెట్టుకొని ప్రశ్నిస్తున్నారో సమాధానం చెప్పాలి." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు.

# మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి.

## ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.




**ఆలమూరు, జూలై 16 (అఖండ భూమి న్యూస్):** మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారధ్యంలో కూటమి ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. మహిళలకు ఉచితంగా శిక్షణ అందించి కుట్టుమిషన్లను సైతం అందజేస్తుందన్నారు. బుధవారం గుమ్మిలేరులో స్నేహ స్వచ్ఛంద సంస్థ,ఓఎన్జిసి సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మహిళల స్వయం ఉపాధికి తోడ్పాటు అందించే కుట్టు మిషన్లను ఎమ్మెల్యే తన చేతుల మీదుగా పంపిణీ చేశారు. మొత్తం 30 మంది మహిళలకు కుట్టు మిషన్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబనకు ఓఎన్జిసి అందిస్తున్న తోడ్పాటుని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# లయన్స్ క్లబ్ ప్రజల్లో సేవా భావాన్ని పెంచింది

## వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడగిరి బాబు



**శంఖవరం జూలై 16 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం లో ప్రత్తిపాడు లయన్స్ క్లబ్ ప్రజల్లో సేవా భావాన్ని పెంచిందిని వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. ప్రత్తిపాడు లయన్స్ క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శిగా ఎన్నికైన లయన్ రెడ్డి నాయుడు, లయన్ గోళ్ళ నాగేశ్వరరావు ను నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ గిరిబాబు శాలువా, పుష్ప గుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలియజేశారు. గిరిబాబు మాట్లాడుతూ మండలంలో లయన్స్ క్లబ్ ద్వారా పేదలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు, ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందిస్తున్న సేవలు, నిరుపేదలకు చేస్తున్న సేవలు, నూతనంగా ఎన్నికైన సభ్యులు మండలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ రామిశెట్టి నాని, ముద్రగడ వీరేంద్ర, గుమ్ములూరి పద్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు మరణించిన జనసైనికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన : కొట్టే వెంకటేశ్వర్లు



**సీతారాంపురం జూలై 16 (అఖండ భూమి న్యూస్):** సీతారామపురం మండలం, సోంపల్లి గ్రామం కి చెందిన సురేష్ అనే జనసైనికుడు %జ ూ% పురం నుండి సీతారామపురం వస్తుండగా మార్గం మధ్యలో ప్రమాదవశాత్తు గత కొన్ని రోజుల క్రితం మరణించడం జరిగినది. ఈ విషయాన్ని ఉదయగిరి నియోజకవర్గ జనసేన పార్టీ పిఓసి కొట్టే వెంకటేశ్వర్లు తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సహాయంగా 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కొట్టే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... జనసేన పార్టీ కి చెందిన సురేష్ అనే జనసైనికుడిని కోల్పోవడం చాలా బాధాకరమని, పవన్ కళ్యాణ్ అంటే ఎంతో అభిమానంతో తన ఇంటి మీద కూడా పవన్ కళ్యాణ్ గా చిత్రాల పేర్లు రాసుకోవడం జరిగిందని, పవన్ కళ్యాణ్ అంటే ఎంతో అభిమానం ఉన్న జనసైనికున్ని కోల్పోవడం ఎంతగానో కలిచి వేసిందని, సురేష్ అనే సైనికుడికి ఐదు మంది ఆడబిడ్డలని తెలియడం ఎంతగానో బాధకు గురి చేసిందని వారు తెలిపారు. వారి కుటుంబానికి జనసేన పార్టీ అండగా ఉంటుందని, ఈ విషయాన్ని పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి వారి కుటుంబానికి, ఐదుగురు ఆడ బిడ్డల బౌషత్ కు సహాయం అందేలా కృషి చేస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి ఆల్లూరి రవీంద్ర, మండల అధ్యక్షులు పాలిశెట్టి శ్రీనివాసులు, ఉదయగిరి మండల అధ్యక్షులు కల్లూరి సురేంద్ర రెడ్డి, వీర మహిళ సరిత , శ్రీదేవి,జనసేన నాయకులు భాస్కర్, రమేష్, కిరణ్, సురేష్, ఆదమ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# తప్పు చేస్తే చట్టం చూస్తూ ఊరుకోదు...

## చట్టం తనపని తాను చేసుకొని పోతుంది...




**పార్వతీపురం మన్యం జిల్లా ప్రతినిధి జూలై 16 (అఖండ భూమి న్యూస్):** దత్తమహేశ్వరరావు ఇటీవల కాలంలో మన ప్రియతమ నేత ప్రభుత్వ విప్ మరియు కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరిపై కొన్ని అనుచిత వ్యాఖ్యలు చేసి మరియు తప్పుడుగా ప్రచారం చేస్తూ చాలా దారుణంగా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న తురకనాయుడువలస గ్రామానికి చెందిన వై.యస్.ఆర్.సి.పి మహిళా కార్యకర్త ఎత్తుల మణి అనే మహిళపై జియ్యమ్మవలస పోలీస్ స్టేషన్ ఎస్.ఐ దృష్టికి కూటమి నాయకులు,కార్యకర్తలు తీసుకువెళ్లడం జరిగింది. ఎస్.ఐ ఆమెను పిలిపించి తీవ్రంగా మందలించి కేసుని నమోదు చేశారు. ఇకనుంచి ఎవరిపైనైనా ఇలా నిరాదార ఆరోపణలు చేసినా, తప్పుగా పోస్టు సోషల్ మీడియాలో పెట్టినా, మర్యాదకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించినా ఎంతటివారికైనా చట్టప్రకారం కేసులు నమోదుచేయడం జరుగుతుందని హెచ్చరించారు.

# రోడ్లపై పశువులను వదులుతున్న యజమానులకు పురపాలక సంఘం హెచ్చరిక

## కేసులు కూడా నమోదు చేయబడతాయి: మున్సిపల్ కమిషనర్



**చిలకలూరిపేట జూలై 16 (అఖండ భూమి న్యూస్):** పురపాలక సంఘం పరిధిలో రోడ్లపై పశువులను వదిలివేస్తున్న యజమానులకు పురపాలక సంఘం గట్టి హెచ్చరిక జారీ చేసింది. పట్టణంలో ఆవులు, గేదెలు రోడ్లపై తిరగడం వల్ల తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోందని మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబుతెలిపారు. అంతేకాకుండా, పశువుల వల్ల పారిశుద్ధ్య పనులకు కూడా ఆటంకం కలుగుతోందని ఈ సమస్యను పరిష్కరించేందుకు పురపాలక సంఘం కఠిన చర్యలకు సిద్ధమైంది. రాబోయే మూడు రోజులలోపు తమ పశువులను రోడ్లపై వదిలివేయకుండా, వాటిని తమ సంరక్షణలో ఉంచుకోవాలని పశువుల యజమానులను ఆదేశించింది. ఈ ఆదేశాలను పాటించని పక్షంలో, పురపాలక సంఘం ఆ పశువులను స్వాధీనం చేసుకుని గోశాలకు తరలిస్తుందని హెచ్చరించింది. అంతేకాకుండా, సంబంధిత యజమానులపై చట్టపరమైన కేసులు కూడా నమోదు చేయబడతాయని మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరి బాబు స్పష్టం చేశారు.పట్టణ ప్రజల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, పారిశుద్ధ్యం పరిరక్షణకు ఈ చర్యలు తప్పవని పురపాలక సంఘం పేర్కొంది.

# శిథిలమైన పాఠశాలలో విద్యార్థులు చదువులు

## నూతన భవనం కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులు



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 16 (అఖండ భూమి న్యూస్):** ఏళ్ల తరబడి శిథిలమైన పాఠశాలలో విద్యార్థులు చదువులు కొనసాగిస్తున్న పరిస్థితి మండలంలో అతి మారుమూల బోదరాళ్ల పంచాయతీ పరిధిలో గల చీడిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ వార్డు మెంబర్ సంజీవ్ మాట్లాడుతూ. చీడిపల్లి గ్రామంలో 100 కుటుంబాలు నివసిస్తుండగా 46 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. 2014లో ఫిబ్రవరిలోగ్రామంలో పాఠశాల భవనం నిర్మించినప్పటికీ ఏడాది పూర్తి కాకముందే 2015లో కురిసిన భారీ వర్షాలకు పాఠశాల నేలకొరిగింది ఇప్పటినుండి గ్రామస్తులు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎటువంటి స్పందన కానరావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు గురైన జీడిపల్లి ఎంపీపీ పాఠశాలను మరమ్మతులు చేపట్టడం లేకుంటే నూతన తరగతి గదిని నిర్మించాలని పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బోనంగి హరిమూర్తి గ్రామ పెద్దలు కొరసంగి బుజ్జిబాబు పలాసి రాంబాబు కోరం కొనసాగి లక్ష్మణ్ రావు కోరారు

# ఆలమూరు పసుపులేటి గూడెంలో ఉపసర్పంచ్ చల్లా లక్ష్మీభూషణం ఆధ్వర్యంలో డ్రైనేజీ క్లీనింగ్.



**ఆలమూరు, జూలై 16(అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రం ఆలమూరు లోని పసుపులేటి గూడెంలో గత వారం రోజులుగా డ్రైనేజీలు క్లీనింగ్ చెయ్యక దుర్వాసనతో ప్రజలు చాలా అవస్థలు పడుచున్నారని,ఆ విషయం ఉపసర్పంచ్ చల్లా లక్ష్మీభూషణం దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించి ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రటరీ మోక్షాంజలి సమక్షంలో స్వీపర్లు డ్రైనేజీ ని బుధవారం క్లీనింగ్ చెయ్యడం జరిగినది.ఈ సందర్భంగా పసుపులేటి గూడెం నివాసి డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో ఆలమూరు పంచాయతీ వ్యవస్థ కుంటుపడిందని,డంపింగ్ యార్డు కూడా దారుణాతి దారుణం గా ఉందని డంపింగ్ యార్డులో సెప్టిక్ ట్యాంకులోని మలాన్ని కూడా పారబోస్తున్నారని,వ్యర్థలు,ప్లాస్టిక్ కలిసి తగలబడుతుంటే దాని పొగ పసుపులేటి గూడెం నివాసులపై తీవ్ర ప్రభావం చూపి అనారోగ్యానికి గురయ్యి ఆసుపత్రులపాలవుతున్నారని,పంచాయతీ వారు స్పందించి అక్కడ ఉండే వ్యర్థాలను బయటకు దూరంగా తరలించాలని,డ్రైనేజీలు క్లీనింగ్ చేస్తు ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడరు చల్లించకపోతే ప్రజలు అనారోగ్యానికి గురవుతారని ప్రజలు మొరపెట్టుకుంటున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ బోర్డు వార్డు మెంబర్ లంకే వెంకటరెడ్డి,పసుపులేటి గూడెం నివాసులు పాల్గొన్నారు.

# గురుకలాలు సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి .



**అల్లవరం జూలై 16 (అఖండ భూమి న్యూస్):** షెడ్యూల్ కులాల విద్యార్థినీ విద్యార్థులకు సంక్షేమ వసతి గృహాలలో ఇంటి మాదిరిగా చదువుకునే వాతావరణాన్ని కల్పించి ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దేందుకు ప్రభుత్వం అహర్నిశలు పాటుపడు తుందని ఆ దిశగా లక్షిత వర్గాల వారు ఈ యొక్క అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతమైన పౌరులుగా ఎదగాలని సాంఘిక సంక్షేమ, విభిన్న ప్రతిభా వంతుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ మంత్రివ ర్యులు డాక్టర్ డోలా శ్రీ బాల ఆంజనేయ స్వామి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని గో డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలుర బాలికల పాఠశాలలను ఆయన సందర్శించి విద్యార్థినీ విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి అన్ని రకాల వసతులను ఓన గూర్చడం జరుగుతోందని వాటిని సద్వినియోగం చేసుకొని ఉత్తమమైన పౌరులుగా జీవించాలని ఆకాంక్షించారు. వసతి గృహాలలో వసతులు మెనూ, ఆహార నాణ్యత పరిశుభ్రత, సురక్షితమైన త్రాగునీరు సరఫరా, నాణ్యమైన విద్యాబోధన, తదితర అంశా లపై ఆరా తీశారు. బాలికల వసతి గృహం జ్ఞాన మందిరం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి శంకు స్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. తదుపరి క్రీడా ప్రాంగణం నందు బాస్కె ట్బాల్ కోర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. విద్యాపరంగా ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తోం దని క్షేత్రస్థాయి నుండి మెరికల్లాంటి విద్యార్థులు తమ భవిష్యత్తును తీర్చిది ద్దుకునేందుకు ఈ యొక్క అవకాశాలను పునాదిగా బేస్ గా చేసుకుని రాణిం చాలని మంత్రివర్యులు అభిలసించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు ఏ ఆనందరావు, అమ్ముడు ఆ చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు ఆర్డీవో కే మాధవి తాసిల్దార్ నరసింహారావు నాయ కులు మెట్ల రమణబాబు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి అధికారి శ్రీ బిలి బాలు నాయక్ పుల్లలచెరువు సచివాలయం టు ను తనిఖీ చేయడం జరిగింది








**పుల్లలచెరువు జూలై 16 (అఖండ భూమి న్యూస్):** పుల్లల చెరువులోని శ్రీయుత డి ఎల్ డి మార్కాపురం వారి ఈ రోజు శ్రీయుత జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ వారి ఆదేశాల ప్రకారం పుల్లలచెరువు మండలం పుల్లలచెరువు గ్రామంలో విజిట్ చేయడం జరిగినది తనికి లో భాగముగా పుల్లల చెరువు 2 సచివాలయం ను తనికి చేయడం జరిగింది సిబ్బంది పనితీరు మెరుగు పరుచుకోవాల్సినదిక ఆదేశాలు ఇవ్వడం జరిగింది తర్వాత పుల్లల చెరువు గ్రామంలో లో గల.ఎస్ ఓపిసీ షెడ్ ను తనికి చేయడం జరిగింది ప్రతి రోజుమండలంలోని అన్ని గ్రామాల పంచాయతీలో ఇళ్ల నుంచి స్వీకరిస్తున్న చెత్త నుంచి సంపాదన సృష్టించడం పై దృష్టి సారించాలని మార్కాపురం డివిజనల్ అభివృద్ధి అధికారి శ్రీ బి. బాలు నాయక్ అన్నారు. బుధవారం నాడు పుల్లలచెరువు సచివాలయం టు సిబ్బందిలతో కలిసి స్వర్ణాంధ్ర కార్యక్రమంలో స్వచ్ఛ సర్వేషణలో భాగంగా పరిధిలో శానిటేషన్ కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా ప్రతిరోజు చెత్తను సేకరణ చేయవలసినది గా పంచాయతీ కార్యదర్శి వారికి తెలియజేయడం జరిగినది తర్వాత మండల కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శి వారి కి డిజిటల్ అసిస్టెంట్ ల వారికి వెల్ఫేర్ అసిస్టెంట్ ల వారికి మరియు ఉపాధి హామీ సిబ్బంది వారికి రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగినది ఈ మీటింగ్ నందు సచివాలయం సిబ్బంది అందరూ సమయపాల పాటించి సచివాలయం సర్వేలు అన్ని పూర్తి చేయవలసినది గా అందరూ కూడా సంబంధిత సిబ్బంది రికార్డు లు సరిగా నిర్వహించ వలసినదిగా తెలియజేయడమైనది.

అఖండ భూమి

గురువారం 17-07-2025

## యర్రంపాలెంలో సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమం

పాల్గొని ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా గండేపల్లి జూలై 16 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం యర్రంపాలెం గ్రామంలో సుపరిపాలన తొలియడుగు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై ప్రతి ఇంటికి తిరిగి కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలో ప్రజల కోసం చేసిన అభివృద్ధి, చేపట్టిన పథకాల గురించి వివరిస్తూ, కరపత్రాలు పంపిణీ చేశారు. అదేవిధంగా ఇంకా ఏమన్నా సమస్యలు పరిష్కారం కాలేదా అనే దానిపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. సంవత్సర కాలంలో కూటమీ ప్రభుత్వ పాలన బాగుందని, అభివృద్ధి, సంక్షేమం కూడా జరిగిందని స్థానికులు వారి దృష్టికి తీసుకువచ్చి సంతృప్తిని వ్యక్తపరిచారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, కుంచే రామకృష్ణ, సుంకవిల్లి రాజు, గ్రామ సర్పంచ్ ముత్యాల దుర్గారావు, ఉండవీల్లి చందు, పోసిన బాబురావు, ముత్యాల భాస్కరరావు, బిక్కిన వీర వెంకటరావు, ముత్యాల వీరభద్రరావు, పెదపాటి శుభకర్, ముత్యాల రాంబాబు, పాలకుర్తి సత్తిబాబు, ముత్యాల గంగారావు, ఈజీ నలక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం




**పుల్లలచెరువు జూలై 16 (అఖండ భూమి న్యూస్):** సార్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం పుల్లల చెరువు మండలంలోని సుద్దకురవ గ్రామంలోని ఎంపీపీ ప్రాథమిక పాఠశాలలో స్కూల్ ఎన్రోల్మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ హెడ్ మాస్టర్ వాగ్య నాయక్ మండల ప్రముఖుడు డాక్టర్ శ్రీనాథ్ అధ్యక్షత వహించారు. ఈ ప్రచారాన్ని సార్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ మేనేజర్ మహాలక్ష్మి ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యాభివృద్ధికి నాంది పలికేలా విద్యార్థులు, ఉపాధ్యాయులు, సమాజ హితైషులు కలిసి విద్యాప్రముఖ్యతపై అవగాహన కల్పించారు. పిల్లల కోసం ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, పిల్లలు బడికి %-% పెద్దలు పనికి,బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలి అందరూ చదవాలి %-% అందరూ ఎదగాలి అనే నినాదాలతో గ్రామంలోని వీధులన్నింటిలో విద్యార్దుల ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడిన వారు చిన్నపిల్లలను పనికి తీసుకెళ్లడం వల్ల వారు చదువులో వెనకబడతారని, ఇది వారి భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని, పిల్లలను చదివించడమే వారి జీవితాన్ని వెలుగులోనికి తీసుకువచ్చే మార్గమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిసిహెచ్ నాగులమ్మ , అంగన్వాడి కార్యకర్త బి. పార్వతిబాయి, ఆశా కార్యకర్త బి. మేరీబాయి, సార్డ్స్ బాల ప్రకాశం ప్రాజెక్టు ఎం అండ్ ఈ అధికారి ఎం డేవిడ్ జోషి, క్లస్టర్ ఫీల్డ్ కోఆర్డినేటర్ కె. ధర్మ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటివరం మానేపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది





**పుల్లలచెరువు జూలై 16 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలంలోని ఐటీవరం మరియు మానేపల్లి గ్రామాలలోని గ్రామ రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆయా గ్రామాల్లో ఉన్న రైతు సోదరులతో కలిసి సాగు చేస్తున్న వరి, మొక్కజొన్న , పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి,అనంతరం రైతు సేవ కేంద్రం వద్ద గ్రామసభ నిర్వహించటం జరిగినది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి పి. గోపిక్రిష్ణ మాట్లాడుతూ వరి పంటలో నారుమడి యాజమాన్యం లో తీసుకెళ్లి జాగ్రతలు పొలం లో వరి నారు ఎసినప్పుడు మొక్కల చివర్నా నారును తుంచి ఏయడం వలన ఉపయోగం మరియు మొక్కజొన్న, పత్తి, పంటలో యాజమాన్య పద్ధతులు గురించి తెలియజేశారు అలాగే ఖరీఫ్ 2025 క్రాప్ ఇన్సూరెన్స్ విధి విధానాలు ప్రభుత్వం విడుదల చేసింది అని తెలిపారు ఇందులో భాగంగా పి ఎం ఎఫ్ బి వై (పంట కోతల ఆధారిత ఇన్సూరెన్స్) దీని క్రింద ఆరు రకాల పంటలు అనగా వరి, కంది, నువ్వులు, మినుములు, సజ్జలు, మిరప పంటలకు ఆర్డబ్ల్యూబిసిఐఎస్ ఇన్సూరెన్స్ (వాతావరణం ఆధారిత ఇన్సూరెన్స్) ఇందులో రెండు రకాల పంటలు పత్తి, వేరుశనగకు ఇన్సూరెన్స్ వర్తింపబడుతుందన్నారు ప్రభుత్వం నిర్ణయించిన రుసుములు ఎకరానికి కంది రూపాయలు 430 ,వరి రూ 860, మిరప రూ 4500, మినుము రూ 205, నువ్వులు రూ 180 చెల్లించి తమ పేర్లను క్రాప్ ఇన్సూరెన్స్ పథకం కింద నమోదు చేయించుకోవలసినదిగా తెలిపారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీరణ అధికారి వి. పి. ఎం కోటేశ్వరరావు నాయక్, ర్ ఎస్ కె సిబ్బంది చంద్రబాబు మరియు యోగిరెడ్డి, సద్దిక్ కుమార్ మరియు రైతులు పాల్గొనారు .

## ఎస్సై అశోక్, కానిస్టేబుల్ బ్లెస్సన్ కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత.





**ఆలమూరు,జూలై 16(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు ఎస్సైగా విధులు నిర్వర్తిస్తూ రహదారి ప్రమాదంలో మృతి చెందిన అశోక్, కానిస్టేబుల్ బ్లెసన్ జీవన్ కుటుంబాలకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు బుధవారం ఆర్థికసాయం అందజేశారు. ఎమ్మెల్యే బండారు చొరవతో, దాతల సహకారంతో రూ.16.5 లక్షలు వారి వారి కుటుంబాలకు అందజేశారు. రాజమహేంద్రవరంలో ఎస్సై అశోక్ కుటుంబానికి రూ.12 లక్షలు, అలమూరులో కానిస్టేబుల్ బ్లెస్సన్ జీవన్ కుటుంబానికి రూ.4.5 లక్షలు ఎమ్మెల్యే తన చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్,రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్.విద్యాసాగర్, ఆలమూరు ఎస్సై జి.నరేష్, మండల టిడిపి అధ్యక్షులు ఈదల సత్తిబాబు, రామానుజుల శేషగిరి రావు, వంటిపల్లి సతీష్, సలాది నాగేశ్వరరావు, సాలి సత్యనారాయణ, నల్లి చిన్న మరియు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణం పనులు నిలిపివేత

-అనుమతికి విరుద్ధంగా నిర్మాణం చేస్తున్నారని

-గృహ నిర్మాణానికి అనుమతి పొంది.. కమర్షియల్ కాంప్లెక్స్ భవన నిర్మాణం.




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూలై 16 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో భవన యజమాని టీఎస్ బి పాస్ లో గృహ నిర్మాణానికి అనుమతి పొంది,సెట్ బ్యాక్ లేకుండా కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం చేస్తుండడంతో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు జారీ చేసి, మంగళవారం నిర్మాణం పనులను నిలిపివేసినట్లు తెలిసింది. ఈ అక్రమ భవన నిర్మాణం పనులు ఒక మాజీ ప్రతినిధి దగ్గరుండి చేయిస్తున్నట్లు తెలిసింది. మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణాలను అడ్డుకొని భారీ జరిమానాలు వేయాలని, లేకుంటే భవనాన్ని సీజ్ చేయాలని స్థానికులు, ప్రజలు కోరుతున్నారు.

# స్థానిక రిజర్వేషన్లపై ఉత్కంఠ.....




సంబరాలలో బీసీ నేతలు... గ్రామీణ ప్రాంతాలలో ఎన్నికల ఉత్కంఠ..

**రంగారెడ్డి జూలై 16 (అఖండ భూమి న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో రిజర్వేషన్లపై ఉత్కంఠ నెలకొంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రభుత్వం ఇప్పటికే పేర్కొంది. ఇన్నాళ్లుగా రిజర్వేషన్ల ప్రక్రియ ఎన్నికల నిర్వహణకు అడ్డంకిగా మారింది. ప్రస్తుతం అది కూడా తొలగిపోనుండడంతో ఎన్నికలు నిర్వహణకు మార్గం సుగుమమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా బీసీలకు పెద్దపీట వేస్తుంది. ఈ ఎన్నికల్లోనే. 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఆర్డినెన్స్ తీసుకురాబోతుంది. ఈ నెలాఖరు వరకు రిజర్వేషన్లు ఖరారు కానున్నట్టు తెలుస్తోంది. దీంతో బీసీ వర్గాలు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

**రిజర్వేషన్ కేటాయింపు ఇలా..**

గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి మండలాన్ని యూనిట్‌గా తీసుకుని రిజర్వేషన్లు కేటాయించనున్నారు. ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలకు జిల్లాను యూనిట్‌గా చేసుకుని రిజర్వేషన్లు ఖరారు కానున్నాయి. జెడ్పీ చైర్మన్ మాత్రం రా ష్ట్రాన్ని యూనిట్‌గా చేసుకుని రిజర్వేషన్లను ఖరారు చేయనున్నారు. గత ఎన్నికల్లో పంచాయతీలకు కూడా రాష్ట్రాన్ని యూనిట్‌గా చేసుకుని రిజర్వేషన్లు ఖరారు చేశారు. మండలాన్ని యూనిట్‌గా చేసుకుని సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలకు ఆయా ప్రాంతాల్లో ఉన్న ఆయా కులాల జనాభా ఆధారంగా మండల పరిషత్‌కు, తర్వాత సర్పంచ్, వార్డు స్థానాలకు రిజర్వేషన్లు అమలు చేసే అవకాశం ఉంది.

**171 జీపీలు.. 1,520 వార్డు స్థానాలు**

జిల్లాలో 9 మండలాలు ఉండగా జిల్లా కేంద్రాన్ని మున్సిపాలిటీగా మార్చారు. దీంతో జిల్లాలో మరో నూతనంగా ఏర్పడిన మల్లంపల్లి మండలాన్ని కలుపుకొని తిరిగి 9 ఎంపీపీ, 9 జెడ్పీటీసీ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు చేయనున్నట్లు సమాచారం. జిల్లాలో 83 ఎంపీటీసీ స్థానాలు ఉండగా 35 స్థానాలు బీసీలకు కేటాయించనున్నారు. 9 మండలాల పరిధిలో 171 గ్రామ పంచాయతీలు ఉండగా 1,520 వార్డు స్థానాలు ఉన్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించడంతో పాటు మహిళలకు 50 శాతం స్థానాలు కేటాయించనున్నారు.

**పాత రిజర్వేషన్లు రద్దు..**

గత ప్రభుత్వం వరుసగా రెండు పర్యాయాలకు రిజర్వేషన్లు ఖరారు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పాత రిజర్వేషన్లను రద్దు చేయనున్నట్లు సమాచారం. రాష్ట్రంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలుకు చర్యలు తీసుకుంది. దీంతో జిల్లా వ్యాప్తంగా గతంలో ఉన్న రిజర్వేషన్లన్నీ మారిపోనున్నాయి. ఆయా గ్రామాల్లో గత సంవత్సరం వచ్చిన రిజర్వేషన్లు ఈ సారి వచ్చే అవకాశం ఉందదు. జిల్లాలో బీసీలకు 42 శాతం, ఎస్టీలకు 7శాతం, ఎస్సీలకు 15 శాతంతో పాటు అన్ని కేటగిరీల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సి ఉంది. ఈ నెలాఖరులోగా రిజర్వేషన్లు ప్రకటించే అవకాశం ఉండడంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే ఆశావహులు, వివిధ పార్టీల నాయకులు రిజర్వేషన్ల కోసం ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలుకు ప్రభుత్వం సన్నాహాలు బీసీలకు 42శాతం కేటాయింపుతో మారనున్న సమీకరణాలు జిల్లాలో 9 ఎంపీపీ, జెడ్పీటీసీ, 83 ఎంపీటీసీ స్థానాలు

# కనీసం ఎమ్మెల్సీ పదవికి న్యాయం చేయండి

విజయశాంతి తీరుపై సొంత పార్టీలో విమర్శలు...

**రంగారెడ్డి జూలై 16 (అఖండ భూమి న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సన్నద్ధం అవుతున్న వేళ రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు యాక్టివ్ అవుతున్నాయి. ప్రత్యర్థులను ఇరుకున పెట్టేలా రోజుకో కొత్త అంశంతో మాటల యుద్ధానికి తెరలేపుతున్నాయి, ఈ క్రమంలో అధికార పార్టీలోని ఎమ్మెల్సీ విజయశాంతి తీరు తెలంగాణ కాంగ్రెస్ లో చర్చనీయాశంగా మారింది. రాములమ్మ సినీ, పొలిటికల్ గ్లామర్ పార్టీకి, ప్రభుత్వానికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమెకు ఎమ్మెల్సీ పదవి అప్పగిస్తే ఆమె సైలెంట్ మోడ్ లో ఉండటం హస్తం పార్టీ నేతలకు షాక్ కు గురి చేస్తోంది. ఎందరో ఆశావహులు ఉన్నా వారందరినీ పక్కన పెట్టి పిలిచి మరీ అవకాశం ఇస్తే ఎమ్మెల్సీ వచ్చాక ఆమె ఎక్కడా కనిపించడం ఇప్పుడు సొంత పార్టీలోనే విమర్శలకు దారి తీస్తోంది.

**ఎమ్మెల్సీ పదవికి న్యాయం చేయండి:** తెలంగాణ ఉద్యమంతో అనుబంధం ఉన్న రాములమ్మ గతంలో బీఆర్ఎస్, బీజేపీలో పని చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల ముంగిట్లో కాంగ్రెస్ గూటికి చేరారు. దాంతో ఆమెను ప్రచారకమిటీలో కీలక బాధ్యతలు అప్పగిచారు. ఆ తర్వాత పార్టీ అధికారంలోకి వచ్చాక విజయశాంతి పూర్తిగా మౌనం వహించారు. ఈ క్రమంలో పదవి ఇస్తే పార్టీకి ఫైర్ బ్రాండ్ గా మారుతారని లెక్కలు వేసుకున్నారో ఏమో కానీ ఎవ్వరూ ఊహించని విధంగా హస్తం పార్టీ పెద్దలు విజయశాంతికి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ పదవి అప్పగించింది. అయితే ఎమ్మెల్సీగా చేయడంతో ఆమె కాంగ్రెస్ కు ప్రధాన ప్రత్యర్థులుగా ఉన్న బీఆర్ఎస్, బీజేపీల విమర్శలను తిప్పికొట్టడంలో గులాబీ బాస్ కేసీఆర్ పై విమర్శలు సంధించడంలో విజయశాంతి తన సత్తా చూపుతారని అంతా భావించగా అందుకు భిన్నంగా విజయశాంతి వైఖరి అవలంభిస్తున్నారు. ఇటు ప్రభుత్వం, అటు పార్టీ కార్యక్రమాల్లో యాక్టివ్ గా పాల్గొనడం లేదని ఎమ్మెల్సీ పదవి వచ్చాక అడపాదడపా మీడియా ముందుకు రావడం, గాంధీ భవన్ కు వచ్చి మీడియాతో మాట్లాడారే తప్ప పెద్దగా కనిపించడం లేదనే చర్చ కాంగ్రెస్ లో వినిపిస్తోంది. అసలే సర్కార్ ను ఇరుకున పెట్టేలా బీఆర్ఎస్, బీజేపీలు ముమ్మర ప్రయత్నాలు చేస్తుంటే ఎమ్మెల్సీగా ఉంటూ వాటిని ఖండించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో కనీసం తీసుకున్న ఎమెల్సీ పదవికైనా న్యాయం చేయండి రాములమ్మ అంటూ సొంత పార్టీ సోషల్ మీడియా వారియర్లే పోస్టులు పెట్టడం హాట్ టాపిక్ గా మారుతోంది. కాంగ్రెస్ పార్టీలో నిరాశ నిస్పృహ కలకలం రేపడం ఆ పార్టీ నాయకులకు అలవాటు పడిందని ప్రజలు వాపోతున్నారు, తెలంగాణ రాష్ట్రంలో డేసింగ్ డైనమిక్ రాములమ్మ రాజకీయ అనుభవంతో కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకురావడానికి కృషి చేస్తా ఉంటే మరోపక్క కాంగ్రెస్ పార్టీ బడా నాయకుడు కాళ్లల్లో కట్టే పెట్టి ఆరోపించడం తగని పని అని ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు, ఇప్పటికైనా వీటిని మానుకుంటేనే పార్టీ



గెలుపొందే అవకాశాలు ఉన్నాయని ప్రజలు సూచించారు,

# తెలంగాణ నాలుగు వైపులా భూములు.. ఇళ్లు.. విల్లాలు.. బంగారం, వెండి.. ఇదేందేరా అయ్యా...?



తెలంగాణను ఈ రకంగా దోసింద్రు... దీని బ్యాక్ గ్రౌండ్... పెద్దమనిషి...

తెలంగాణ ఎందుకు అప్పుల పాలు కాదు...

**రంగారెడ్డి జూలై 16 (అఖండ భూమి న్యూస్):** నీటిపారుదల శాఖలో రిటైర్డ్ ఇంజినీర్ ఇన్ చీఫ్ మురళీధరరావును అవినీతి నిరోధక శాఖ అధికారులు అరెస్టు చేశారు. నిన్న ఏసీబీ అధికారులు పదిచోట్ల ఏకకాలంలో సోదాలు జరిపారు.ఆదాయానికి మించిన ఆస్తులున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో హైదరాబాద్, కరీంనగర్, జహీరాబాద్ ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఆసక్తికరమైన విషయాలు వెలుగు చూశాయి. కోట్లాది రూపాయల అక్రమార్జన బయటపడిందని ఏసీబీ అధికారులు చెబుతున్నారు. మురళీధరరావును అరెస్ట్ చేసి న్యాయమూర్తి ఎదుట హాజరు పర్చి జైలుకు పంపారు. ఆయనను కస్టడీలోకి తీసుకుని మరింత విచారించే అవకాశముందని ఏసీబీ అధికారులు చెబుతున్నారు.

**వందల కోట్లు...**

మురళీధరరావు ఆస్తులు చూస్తే కళ్లు తిరగాల్సిందే. ఆయన ఆస్తుల విలువ నాలుగు వందల కోట్ల రూపాయలకు పైగానే ఉంటుందని అంచనా వేస్తున్నారు. హైదరాబాద్ లో విలువైన భూములు, ఇంటి స్థలాలలతో పాటు పవర్ ప్రాజెక్టు, ఖరీదైన ఫ్లాట్లు, ఇంటి స్థలాలు, విల్లాతో పాటు బంగారం, వెండి ఆభరణాలను ఉన్నట్లు కనుగొన్నారు. ఇక బ్యాంకు లాకర్లను కూడా తెరవాల్సి ఉంది. అది తెరిస్తే ఇంకా ఎన్ని ఆస్తులు బయటపడతాయోనంటున్నారు. హైదరాబాద్ లోని మోకిలాలో 6,500 చదరపు గజం స్థలం ఉంది. అలాగే హైదరాబాద్ శివార్లలో పదకొండు ఎకరాల సాగు భూమి కూడా ఉంది. జహీరాబాద్ లో టూ కేవీ సోలార్ పవర్ ప్రాజెక్టును కూడా మనోడు నిర్వహిస్తున్నాడు.

**ఖరీదైన భూములు...**

దీంతో పాటు బంజారాహిల్స్, యూసఫ్ గూడ, కోకపేట, బేగంపేట్లో నాలుగు ఫ్లాట్లు, నాలుగు ఇళ్లస్థలాలను ఉన్నట్లు సోదాల్లో ఏసీబీ అధికారులు కనుగొన్నారు.వరంగల్, కోదాడా ప్రాంతంలోనూ అపార్ట్ మెంట్లతో పాటు కొండాపూర్ లోని ఖరీదైన విల్లా ఉంది. అయితే లాకర్ ఓపెన్ చేస్తే మరిన్ని ఆస్తులు బయటపడే అవకాశముందని భావిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో పనిచేసిన మురళీధరరావు ఈఎన్సీగా చేసి రిటైర్ అయ్యారు. పదమూడేళ్ల పాటు నీటిపారుదల శాఖలో పనిచేసిన మురళీధరరావు ఆస్తులు మరెన్ని బయటపడతాయన్నది చూడాల్సి ఉంది. ఈ దాడుల్లో కీలక పత్రాలను కూడా ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మురళీధరరావు అన్ని ఆస్తులు అక్రమార్జనతో కొనుగోలు చేసినట్లు ఏసీబీ డీజీ విజయకుమార్ తెలిపారు. నిన్న అరెస్ట్ చేసినట్లు ప్రకటించారు.

## డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్సేంజ్ ఆఫ్ తెలంగాణ పోస్టల్ ఆవిష్కరణ




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 16 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ శాఖలు ప్రైవేట్ సంస్థలు మరియు విద్య సంస్థల సమన్వయంతో ఉద్యోగార్థులకు , ఉద్యోగదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి చే ప్రారంభింప బడిన డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి ఆఫ్ తెలంగాణ (%ఐజుజు). ఐజుజు% అనే అప్లికేషన్కు సంబందించిన పోస్టర్ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్ వన్ చేత ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం నాడు 16న కలెక్టర్ చేత కార్యక్రమం విజయవంతంగా బుధవారం నిర్వహించారు. %ఐజుజు% అనే అప్లికేషన్కు సంబందించిన పూర్తి వివరాలు కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ లోని జిల్లా పరిశ్రమల కేంద్రం, రూమ్ నెంబర్ 122 నందు సంప్రదించాలని తెలిపారు..

## కామారెడ్డి జిల్లాలో ఆర్టీఏ చెక్ పోస్ట్ పై ఏసీబీ దాడులు..!

ఏసీబి తనిఖిలు అవుతుండగా లారీ డ్రైవర్ లు వచ్చి మామూల్లు..

జిల్లాలో ఏసీబి తనిఖిలతో కలకలం..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 16 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లాలోని ఆర్టిఏ చెక్ పోస్ట్ పై ఏసీబీ అధికారుల దాడులు కొనసాగుతున్నాయి. బుధవారం ఉదయం ఏసీబీ అధికారులు కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం జంగంపల్లి శివారులో ఉన్న ఆర్టిఏ చెక్ పోస్టుపై ఏసీబీ అధికారులు దాడులు ప్రారంభించారు. ఒకవైపు ఏసీబీ అధికారులు తనిఖీలు కొనసాగుతుండగా లారీలు ఆపి డ్రైవర్ లు చెక్పోస్ట్ వద్దకు వచ్చి యధావిధిగా మామూలు ఇవ్వడం ఏసీబీ అధికారుల కంటపడ్డాయి. ఒక వాహనానికి 500 చొప్పున మామూలుగా ఏసీబీ అధికారులు నివ్వెర పోయేలా చేశాయి. ఒకవైపు ఏసీబీ దాడులు కొనసాగుతున్న విషయం దూర ప్రాంతాల నుంచి వచ్చే లారీ డ్రైవర్లకు తెలియక మామూలు ఇచ్చే వారు వాహనాలను ఆపి వాహనానికి 500 చొప్పున ఇవ్వడం చూస్తుంటే ప్రతిరోజు జంగంపల్లి ఆర్టిఏ చెక్ పోస్ట్ వద్ద ఏ స్థాయిలో మామూలు వసూలు చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. కామారెడ్డి జిల్లా తో పాటు నల్గొండతో పాటు పలు జిల్లాల్లో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహిస్తున్నట్లు సమాచారం.

## ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం



**శేరిలింగంపల్లి జూలై 16 (అఖండ భూమి న్యూస్):** గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు పక్క ప్రణాళికతో ముందుకు సాగుతున్నామన్నారు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ బుధవారం హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ థీమ్ పార్కును డిప్యూటీ కమిషనర్ శశిరేఖ స్థానిక నాయకులతో కలసి పార్క్ అభివృద్ధి పనులను స్వయంగా పరిశీలించి,పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తామని,అధికారుల సమన్వయంతో,పార్కులు,రోడ్లు,డ్రైనేజీలు,నీటి సరఫరా వంటి అభివృద్ధి పనులను వేగవంతం చేయడమే తమ కర్తవ్యమని,ప్రతి ఒక్క పౌరుడు మెరుగైన జీవన ప్రమాణాలను పొందేలా చర్యలు తీసుకుంటున్నామని,ప్రజలకు మంచి మౌలిక సదుపాయాలు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులు మిరియాల రాఘవరావు,కట్ల శేఖర్ రెడ్డీ,మిరియాల ప్రీతం,శ్రీనివాస్,రాజేశ్వర గౌడ్,ప్రభాకర్,శంకర్,కిషోర్,మోసిన్,రవి,ప్రసాద్,హెల్త్ ఆఫీసర్ రవి,కిరణ్,శ్రీనువాస్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు..

# కాంపల్లి శంకర్ కు గవర్నర్ చేతుమీదుగా డాక్టరేట్ పట్టా ప్రదానం

తెలంగాణ విశ్వవిద్యాలయం నుంచి అందజేత

కామర్స్ విభాగం నుంచి అందుకున్నట్లు వెల్లడి

అంచెలంచెలుగా ఎదిగి అత్యున్నత డిగ్రీ పట్టా అందుకుని.

ప్రస్తుతం బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎఫ్ఏసీ ప్రిన్సిపాల్ గా విధులు



బెల్లంపల్లి జూలై 16 (అఖండ భూమి న్యూస్): మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ విద్యావేత్త, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎఫ్ఏసి,కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కాంపల్లి శంకర్ బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రథమ పౌరులు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతులమీదుగా కామర్స్ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. నిజామాబాద్ జిల్లా డిచ్పల్లిలో గల తెలంగాణ విశ్వవిద్యాలయం నిర్వహించిన రెండవ కాన్వకేషన్ కార్యక్రమంలో ఆయన ఈ ఘనత సాధించారు.2006లో ప్రారంభమైన తెలంగాణ విశ్వవిద్యాలయంలో మొట్టమొదటి బ్యాచ్ లో ఎంకామ్ ఈ కామర్స్ చదివి పీజీ పట్టా అందుకున్న ఆయన పీహెచ్డీ రెండవ బ్యాచ్ లో కామర్స్ విభాగంలో మొట్టమొదటి ర్యాంక్ సాధించి పరిశోధన ప్రారంభించారు. నిర్ణీత కాలంలో పరిశోధన పూర్తి చేసి కామర్స్ విభాగం నుంచి డాక్టరేట్ పొందారు.దీనికి సంబంధించి కాన్వకేషన్ పట్టాను బుధవారం గవర్నర్ చేతుల మీదుగా సగౌరవంగా అతిరథ మహారథుల సమక్షంలో అందుకున్నారు.

### విద్యార్థి స్థాయి నుంచే అంచెలంచెలుగా ఎదిగి...

బెల్లంపల్లి ప్రాంతంలో కాంపల్లి శంకర్ అనే పేరు చాలామందికి తెలుసు.దీని వెనక ఆయన మానవత్వం..సేవాతత్వం.. విద్యాతత్వం దాగి ఉన్నాయి.సాటి మనిషికి సాయం చేసే గుణంతోపాటు అడగని వారికి కూడా సేవ చేసే ఆలోచన.. అత్యున్నత చదువులు చదవాలనే కుతూహలం ఆయనను ప్రత్యేకమైన వ్యక్తిగా నిలుపుతుంది.అలాంటి ఆయన విద్యార్థి దశ నుంచి చదువులో చురుకుగా ముందుకు కదిలారు.డిగ్రీ వరకు బెల్లంపల్లిలోనే చదివిన ఆయన పీజీ,పీహెచ్డీ తెలంగాణ విశ్వవిద్యాలయంలో అభ్యసించారు. ఇవేకాక బీఈడీ,బీపీఈడీ,ఎంఏ ఇంగ్లీష్, పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లమా జ్యోతిర్ వాస్తు వంటి కోర్సులు కూడా చదివారు. ఇప్పుడు తెలంగాణ విశ్వవిద్యాలయం నుంచి కామర్స్ డాక్టరేట్ పట్టాను సాక్షాత్తు గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు.కాగా,2008లో ఉట్నూరులో డిగ్రీ లెక్చరర్ గా ఉద్యోగపర్వం ప్రారంభించి 2013 నుంచి చెన్నూరులో,2018 నుంచి బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకునిగా కొనసాగుతూ 2023లో అసిస్టెంట్ ప్రొఫెసర్ అయి 2024 ఆగస్టులో ప్రిన్సిపాల్ ఎఫెఏసీ అయ్యారు.

### సరికొత్త అంశంపై పరిశోధనకు పట్టం

తెలంగాణ విశ్వవిద్యాలయంలో కామర్స్ పీహెచ్డీ సెలక్షన్ పరీక్షల్లో యూనివర్సిటీ మొదటి ర్యాంకు సాధించి...పేద ప్రజల ఆర్థిక అవసరాల కోసం కేంద్ర ప్రభుత్వంలో ప్రధానమంత్రి ఏర్పాటు చేసిన 'ముద్ర' అనే విషయంపై కామర్స్ లో "పర్ఫామెన్స్ ఎనాలసిస్ ఆఫ్ ముద్ర.. ఏ స్టడీ ఆన్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ టు ఎంఎస్ ఎంఇస్"అనే పరిశోధన పూర్తిచేసి ప్రొఫెసర్ మాదారపు యాదగిరి పర్యవేక్షణలో పీహెచ్డీ పూర్తి చేయడం జరిగింది.ప్రొఫెసర్ గోపిశెట్టి రాంబాబు సహాయ సహకారాలు అందించడం జరిగింది.

### వృత్తి జీవితం,సేవే మార్గం

డాక్టర్ కాంపల్లి శంకర్ ప్రస్తుతం తాను డిగ్రీ చదువుకున్న బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకే ఫుల్ అడిషనల్ చార్జెస్ ప్రిన్సిపాల్ గా వ్యవహరిస్తున్నారు.ఇక విద్యారంగంలో నిత్యం తలమునకలై ఉంటూనే అటు వ్యక్తిగతంగా సేవా మార్గంలో పయనిస్తున్నారు.షిరిడి సాయి బోధనలు అలాగే బాయిజమ్మ సేవా మార్గంలో ఐదేళ్ల క్రితమే బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ పెట్టి మానవసేవే మాధవసేవ అనే సంకల్పంతో పేద ప్రజలకు నిత్య అన్నదానం,ప్రతి మంగళవారం బెల్లంపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో గర్భిణులు,బాలింతలు, రోగులకు,డయాలసిస్ పేషంట్లకు అన్నదానం చేస్తున్నారు.వివిధ ప్రత్యేక సందర్భాలను పురస్కరించుకొని మారుమూల గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారు. అన్నదానంతో పాటు దుప్పట్ల పంపిణీ, స్వెటర్ల పంపిణీ,విద్యా సేవలు చేయడంతో పాటు తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో వీలైనంతవరకు ఆయా ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నారు.ఇట్లా డాక్టర్ కాంపల్లి శంకర్ విద్యారంగంలో ఎటు సేవా రంగంలో అహర్నిశలు శ్రమిస్తూ పలువురి ప్రశంసలు పొందుతున్నారు కాగా డాక్టరేట్ పట్టాను గవర్నర్ చేతుల మీదుగా డాక్టర్ కాంపల్లి శంకర్ అందుకోవడంపై ఆయన బంధువులు,స్నేహితులు, శ్రేయోభిలాషులు,కళాశాల సహ ఉద్యోగులు,వర్సిటీ ప్రొఫెసర్లు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

### ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు

జీవితంలో ఎన్నో సాధించి ఇప్పుడు అత్యంత విలువైన డాక్టరేట్ పట్టా పొందిన డాక్టర్ కాంపల్లి శంకర్ తన జీవిత ప్రతి మజిలీలో సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.కుటుంబ సభ్యులు భార్య రాజేశ్వరి జేరిపోతుల, కుమార్తెలు త్రవిద్య,శ్రవిద్య,కుమారుడు త్రయాక్షర్,అమ్మానాన్నలు మల్లమ్మ ఎల్లయ్యలకు,గురువులు రమ, బోస్,శ్రీనివాసరావు,మధుకర్,దీన సుజనా,రవీందర్,దాసారపు ఎల్లయ్య, కోటేశ్వరరావు,ఓల్లాల రజినీకాంత్,బండి ప్రసాద్,కుమ్మరి పర్వతాలు,సత్తయ్య, సోమయ్య,దివాకరాచారి,మేడ తిరుపతి, మహాత్మ సంతోష్,ప్రొఫెసర్ మాదారపు యాదగిరి,ప్రొఫెసర్ గోపిశెట్టి రాంబాబు,గందె శ్రీనివాస్,మాసం రాములు,అన్నదమ్ములకు మిత్రులకు విద్యార్థినీ విద్యార్థులు తదితరులకు ధన్యవాదాలు తెలియజేశారు...

# పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు లేని ఆరాటం నేడు బిఆర్ఎస్ కు రావడం శుభ పరిణామం

బిఆర్ఎస్ పార్టీపై మంత్రి శ్రీధర్ బాబు ఎదురుదాడి....



ఆలేరు జూలై 16 (అఖండ భూమి న్యూస్): గత పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు గోదావరి జలాల విషయంలో కానరాని బిఆర్ఎస్ పార్టీ వైఖరి కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడే గుర్తుకు వచ్చిందా అని బిఆర్ఎస్ పార్టీ నేతలను మంత్రి శ్రీధర్ బాబు ప్రశ్నించారు. బుధవారం నాడు పెద్దపల్లి లో నిర్వహించిన ఇంద్ర శక్తికి హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీ ఏదో రకంగా ప్రభుత్వంపై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకుందని ఆరోపించారు. తపదేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటూ ఆంధ్ర ప్రాంతానికి నీరు ఇవ్వాలనే ఆలోచన కేసీఆర్ ప్రభుత్వం చేసి, నేడు తమకేమీ తెలియనట్లుగా వ్యవహరించడం సరికాదని అన్నారు. గోదావరిలో తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన ఒక్క నీటి భక్తులు కూడా వదులుకోమని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి రావలసిన వాటా విషయంలో కేంద్ర ప్రభుత్వంతో అన్ని ప్రయత్నాలు చేస్తామని చెప్పారు. కనకచర్ల ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించమని అన్నారు. తెలంగాణకు దక్కాల్సిన వాటా దక్కిన తర్వాతే మిగతా ప్రాంతానికి నీరు వెళ్తుందని తెలిపారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తుందని వివరించారు. కాలేశ్వరం సమీపంలోని రైతులకు కూడా నీరు ఇవ్వకుండా కాలేశ్వరం ప్రాజెక్టు కట్టారని కెసిఆర్ ప్రభుత్వం పై విమర్శలు చేశారు. కూడిపోయిన డ్యాముల గురించి టిఆర్ఎస్ నేతలు నేడు గొప్పలుగా చెప్పుకోవడం సిగ్గుచేయటానికి అన్నారు. బనకచర్ల విషయంలో ఆనాడు లేని పోరాటం నేడు వచ్చిందా అని నిలదీశారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. మహిళలకు ఉపాధి కల్పించే కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. విద్యార్థులకు ఉచిత యూనిఫాం కొట్టే పనులను మహిళా సంఘాలకే అప్పగించామని చెప్పారు. సోలార్ ప్యానల్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి మహిళా సంఘాలకు అప్పగించామన్నారు. పెద్దపల్లి జిల్లాలో మహిళా సంఘాల నుంచి తొమ్మిది బస్సులను ఆర్టీసీలో హత్యకు తీసుకున్నామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా ముఖ్యమంత్రి ఆలోచనలో భాగంగా ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతుందని చెప్పారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేసే ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాల్సిన అవసరానికి పక్కకు పెట్టి ప్రతిపక్షాలు విమర్శలు చేయడం సరికాదని అన్నారు....

## డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ పోస్టల్ ఆవిష్కరణ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 16 (అఖండ భూమి న్యూస్): ప్రభుత్వ శాఖలు ప్రైవేట్ సంస్థలు మరియు విద్య సంస్థల సమన్వయంతో ఉద్యోగార్థులకు , ఉద్యోగదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి చే ప్రారంభింప బడిన డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి అఫ్ తెలంగాణ (%ఐజుజు). ఐజుజు% అనే అప్లికేషన్కు సంబందించిన పోస్టర్ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్ వన్ చేత ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం నాడు 16న కలెక్టర్ చేత కార్యక్రమం విజయవంతంగా బుధవారం నిర్వహించారు. %ఐజుజు% అనే అప్లికేషన్కు సంబందించిన పూర్తి వివరాలు కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ లోని జిల్లా పరిశ్రమల కేంద్రం, రూమ్ నెంబర్ 122 నందు సంప్రదించాలని తెలిపారు..

## గవర్నర్ చేతుల మీదుగా పట్టా సర్టిఫికెట్ అందుకున్న సాత్ పుతే ప్రియాంక



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూలై 16 (అఖండ భూమి న్యూస్): ఆర్మూర్, పట్టణానికి చెందిన సాత్ పుతే ప్రియాంక రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ తో పాటు ఎంఎస్సి పట్టా సర్టిఫికెట్ అందుకున్నారు. డిచ్ పల్లి లోని తెలంగాణ యూనివర్సిటీలో బుధవారం నిర్వహించిన 2వ స్నాతకోత్సవంలో యూనివర్సిటీలో చదివిన విద్యార్థులకు పట్టా సర్టిఫికెట్లను అందజేశారు. ఆర్మూర్ కు చెందిన ప్రియాంక 2013-15లో ఆర్గానిక్ కెమిస్ట్రీలో టాపర్ గా నిలిచారు. యూనివర్సిటీలో ఆర్గానిక్ కెమిస్ట్రీలో టాపర్ గా నిలిచిన ప్రియాంకను గోల్డ్ మెడల్ తో పాటు ఎమ్మెస్సీ సర్టిఫికెట్ ను అందజేశారు. ఆర్గానిక్ కెమిస్ట్రీలో టాపర్ గా నిలిచి గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్న ప్రియాంకను పలు అభినందించారు. ముఖ్య అతిథిగా సీఎస్ఐఆర్-ఐసిటి మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## మియాపూర్ శ్రీ కనక దుర్గా కాళీ మాతా ఆలయంలో అంగరంగ వైభవంగా శాకాంబరీ ఉత్సవం.

కన్నుల పండుగలా వేడుక వందలాది భక్తుల సందర్శన..



శేరిలింగంపల్లి జూలై 16 (అఖండ భూమి న్యూస్): మియాపూర్ బస్ బాడీ వద్ద గల శ్రీ కనకదుర్గా కాళీమాతా ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు మాన్య సందీప్ మహారాజ్ ఆధ్వర్యంలో కనక దుర్గా కాళీ మాతా ఆలయ కమిటీ అధ్యక్షులు బండారు వినయ్ రాజ్ ముదిరాజ్, బండారు మోహన్ ముదిరాజ్, జనరల్ సెక్రటరీ లు బి.ఎస్.ఎన్ సాయి యాదవ్, శ్రావణ్ నాయుడు ఉపాధ్యక్షులు గుండె దయానంద్ ముదిరాజ్ తదితరుల ఆధ్వర్యంలో అమ్మవారిని శాకాంబరీ రూప అలంకరణ కోసం శాఖాహార కూరకాయలు, ఫలాలతో మాలలుగా తయారు చేసి భక్త మహాశయులు, మహిళలు కృషి చేసి వారి సహకారంతో అమ్మ వారిని అలంకరించి ఘనంగా శాకాంబరీ ఉత్సవం నిర్వహించారు. మునుపెన్నడూ లేని విధంగా అమ్మ వారి శాకాంబరీ ఉత్సవంను అంగరంగా వైభవంగా కన్నుల పండుగల నూతన ఆలయ కమిటి సభ్యులు భక్తి శ్రద్ధలతో అమ్మ వారికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బండారు మోహన్ ముదిరాజ్, బిజెపి మియాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, చందు, పట్టాభిరామ్, శ్రీకాంత్, సురేష్, వంశీ , నవీన్, సాయి, అనోక్, ఇంద్రనీల్, మనోజ్, నాని పంతులు తదితరులతో పాటుగా పెద్ద ఎత్తున భక్త మహాశయులు పాల్గొన్నారు. ఆలయంలో అమ్మ వారిని దర్శించిన భక్త మహాశయులకి కోరిన కోర్కెలు నెరవేరి నిత్యం అమ్మ ఆశీర్వాదములు ఉంటాయని అలాగే గురువారం రోజున చండీ హోమం నిర్వహించబడుతుందని కావున భక్తులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో హజరై అమ్మ వారి కృపా కటాక్షములకు పొందాలని కోరారు, శ్రీ కనక దుర్గా కాళీ మాతా ఆలయ ప్రధాన అర్చకులు మాన్య సందీప్ మహరాజ్, నాని పంతులు, శ్రావణ్ నాయుడులు ఈ సందర్భంగా తెలియజేశారు.

## కలెక్టర్ ను కలిసిన మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ ...



కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 16 (అఖండ భూమి న్యూస్): కామారెడ్డి జిల్లా మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ బి.వాలియా కలెక్టరేట్ కార్యాలయంలోని కలెక్టర్ ఆశిష్ సంగ్వన్ కు బుధవారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను బుధవారం అందజేశారు. గతంలో డాక్టర్ బి వాలియా సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్ లో ప్రొఫెసర్ ఆర్థోపెడిక్ గా పనిచేసి ప్రమోషన్పై కామారెడ్డి జిల్లా మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ గా బాధ్యతలు చేపట్టారు.

## శ్రీశైలం దేవస్థానం దర్శనార్థం వచ్చే భక్తులు బ్రోకర్లు నమ్మి మోసపోవద్దని టూ టౌన్ హెచ్చరిక హెచ్చరిక



శ్రీశైలంఅఖండ భూమి న్యూస్16, జూలై: శ్రీశైలం కు చెందిన పవన్ అనే వ్యక్తి హైద్రాబాద్ కు చెందిన 3 ఫ్యామిలీస్ వద్ద గర్భాలయ అభిషేకం చేపిస్తానని ఒక్కొక్క ఫ్యామిలీ వద్ద రూ.5000 చొప్పున మొత్తం 15000 వేల రూపాయలు డబ్బు వసూలు చేసి గర్భాలయ అభిషేకం చేపించకుండా మోసం చేసాడని భక్తులు శ్రీశైలం దేవస్థానం అధికారుకు ఫిర్యాదు చేయగా సదరు మోసం గురించి శ్రీశైల దేవస్థానం %జూా% శ్రీశైలం పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా భక్తులను మోసం చేసి 15000 రూ డబ్బులు తీసుకున్న పవన్ పైన చీటింగ్ కేసు నమోదు చేయబడింది భక్తులకు ముఖ్య గమనిక దర్శనం కోసం శ్రీశైలం అధికారికి వెబ్సైట్ నందు మరియు రూములు కోసం నేరుగా %జ=ా% ఆఫీసును సంప్రదించాలి. దర్శనం కోసం గాని రూములు కోసం గాని దళారులను నమ్మి మోసపోవద్దని పోలీసువారి సూచన. ఇదేవిధంగా భక్తులను ఎవరైనా మోసం చేస్తే వారిపైన కేసు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోబడతాయి.

## ఎంఎంటిఎస్ పనులకు నిధులు కేటాయించిన మంత్రికి ఎంపీ కృతజ్ఞతలు



ఆలేరు జూలై 16 (అఖండ భూమి న్యూస్): మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఘట్కేసర్ మీదుగా యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరి (యాదాద్రి) వరకు ఎంఎంటిఎస్ విస్తరణ కోసం మార్చిలో జరిగిన పార్లమెంట్ సమావేశంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జీరో అవర్ లో అడిగిన ప్రశ్నకు స్పందించిన కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి రవనీత్ సింగ్ 100 కోట్ల రూపాయలు కేటాయించి, పనులు ప్రారంభించిందుకు నిర్ణయం తీసుకోవడం పట్ల భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. నిధులు మంజూరు చేసేందుకు కృషి చేసిన అశ్విని వైష్ణవ్ లకు మరోసరి అబినందనలు తెలిపారు. పనులలో బాగంగా భూసేకరణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కోరారు....

## ఇందిరమ్మ ఇండ్లని పరిశీలించిన భీంగల్ ఎంపీడీవో




బాల్కొండ నియోజకవర్గం జూలై 16 (అఖండ భూమి న్యూస్): భీమ్ గల్ మండలం బెజ్జోరా, లింగాపూర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, నర్సరీ, వన మహోత్సవం పనులు పరిశీలన భీంగల్ ఎంపీడీవో సంతోష్ కుమార్ భీంగల్ మండలంలోని లింగాపూర్ గ్రామంలో ఇంద్రమ్మ ఇల్లు కు పైలెట్ ప్రాజెక్టుగా లింగాపూర్ గ్రామానికి 85 ఇండ్లు మంజూరు కాగా కొన్ని కారణాల వలన లబ్ధిదారులు 21 ఇండ్లని పనులు జరుగుతున్నాయని ఎంపీడీవో వెల్లడించారు కొన్ని ఇండ్లు స్లాబ్ అయినప్పటికీ కొన్ని బేస్మెంట్ పూర్తయినాయి కొన్నిటికి స్లాబ్ వేయాల్సింది ఉంది విలేజ్ సెక్రటరీ తో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు పనులు వేగవంతం చేయాలని విలేజ్ సెక్రటరీకి ఆదేశాలు ఇవ్వడం జరిగింది . వర్షాకాలం కాబట్టి పనులు ఆపకూడదని చెప్పారు డబ్బుల విషయానికి వస్తే నిర్మాణం చేపట్టిన ప్రతి లబ్ధిదారులకు వాళ్ళ ఖాతాలో డబ్బులు జమ చేస్తామని ఎంపీడీవో వెల్లడించారు రాష్ట్ర ప్రభుత్వం పేదవాళ్ల కోసం ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినప్పుడు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఈ సందర్భంలో ఎంపీడీవో సంతోష్ కుమార్ ప్రజలకి చెప్పడం జరిగింది ఇందిరమ్మ ఇండ్లకు సరిపడేంత ఇసుక బరంతీ కోసం మొరము అందజేస్తున్నామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ విల్లేజ్ సెక్రటరీ ఇందిరమ్మ కమిటీ ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## గాయపడిన కార్మికుడిని పరామర్శించిన బండ్రు



ఆలేరు జూలై 16 (అఖండ భూమి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా య ా ద గ ి ర ి గ ు ట్ట మండలంలోని పెద్ద కందుకూరు గ్రామంలో గల ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ లిమిటెడ్ పరిశ్రమలోని పీఆర్డీసీ 2 లో ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడి సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గుజ్జ బాలరాజును బుధవారం నాడు రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి ప్రభాకర్ పరామర్శించారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె వైద్యులను బాలరాజు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ పరిశ్రమ యాజమాన్యం బాలరాజుకు నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు...

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రభుత్వ విప్



యాదగిరిగుట్ట జూలై 16 (అఖండ భూమి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని సైదాపూర్ గ్రామానికి చెందిన పల్లెపాటి శివ ముదిరాజ్ అనే యువకుడు అనారోగ్యంతో మంగళవారం నాడు మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య బుధవారం నాడు శుభ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి



భువనగిరి జూలై 16 (అఖండ భూమి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బుధవారం నాడు జరిగిన పలు కార్యక్రమాలలో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఆయన భువనగిరి కి చెందిన ఎన్నారై, ఇంటర్నేషనల్ సంస్థ డైరెక్టర్ పిన్నింటి సురేందర్ ను ప్రజలకు పరిచయం చేశావు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోత్నాకు ప్రమోద్ కుమార్, తంగెళ్లపల్లి రవికుమార్, జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు ఆవేస్ చిస్తి, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....

## సంక్షేమ పథకాలపై అధికారులతో చర్చించిన మంత్రి, ప్రభుత్వ విప్ లు



భువనగిరి జూలై 16 (అఖండ భూమి న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో అందించాల్సిన బాధ్యత అధికారులదేనని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తో కలిసి బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఆయన అధికారులతో సమావేశమై సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతుందని చెప్పారు. సంక్షేమ పథకాలను ప్రజలకు అందించని అధికారులపై నిబంధన ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల ప్రక్రియపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, స్థానిక సంస్థల అదన కలెక్టర్ భాస్కరరావు, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.....

## గవర్నర్ చే డాక్టరేట్ అందుకున్న డాక్టర్ బాలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 16 (అఖండ భూమి న్యూస్): కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ఈ రోజు తెలంగాణ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన 2వ స్నాతకోత్సవ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గారిచే అర్థశాస్త్రంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీని ఈ రోజు తెలంగాణ యూనివర్సిటీలో అందుకోవడం జరిగింది. రక్తదానంలో చేసిన సేవలకు గాను గతంలో తమిళ్ సై సౌందర్య రాజన్ చే ఒక బంగారు,రెండు వెండి పథకాలను కూడా అందుకోవడం జరిగింది.అర్థశాస్త్రంలో డాక్టరేట్ సాధించడానికి సహకరించిన వైస్ ఛాన్సలర్ యాదగిరిరావు,రిజిస్టర్ యాదగిరి,సూపర్వైజర్,అసోసియేట్ ప్రొఫెసర్ పాత నాగరాజు,ప్రొఫెసర్ రవీందర్ రెడ్డి,సహాయ ఆచార్యులు డాక్టర్ పున్నయ్య,డాక్టర్ సంపత్,డాక్టర్ స్వప్న,డాక్టర్ దత్తహరి,డాక్టర్ శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

అఖండ భూమి

గురువారం 17-07-2025

## ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక అవసరం ఉన్న లబ్ధిదారులు జిపి కార్యదర్శికి దరఖాస్తు చేసుకోవాలి...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 16 (అఖండ భూమి న్యూస్):** ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి లబ్ధిదారులకు ఇసుక అవసరం పడినప్పుడు పంచాయతీ సెక్రెటరీ కీ దరఖాస్తు సమర్పించిన లబ్ధిదారులకు ఇసుక ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వన్ సబ్ కలెక్టర్, ఆర్డీఓ లు, తాసిల్దార్స్, ఎంపీడీవోస్ తో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ఇసుక రవాణా గురించి ఎంపీడీవోలకు, పంచాయతీ సెక్రెటరీలకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక ఉచితంగా ఇవ్వబడుతుందనీ ,రవాణా ఏర్పాటు లబ్ధిదారులే చేసుకోవాలి అని అన్నారు. అంతేకాక ఇసుక లభ్యత లేనట్లయితే పక్క మండల నుంచి ఇసుకను పొందవచ్చు అని పేర్కొన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్లకు మొరం అవసరమైన వారు పంచాయతీ కార్యదర్శి సిఫారసుతో ట్రాక్టర్కు 300 చొప్పున టిప్పర్ కు 1200 చొప్పున డిడి రూపంలో చెల్లించి మొరం అనుమతి పొందవచ్చు అని అన్నారు. తదుపరి అసిస్టెంట్ డైరెక్టర్ మైన్స్ అండ్ జియాలజీ వారిని స్థానిక అవసరాల నిమిత్తం ఇసుక కొరకు 5 ప్రదేశాలలో కిష్టాపూర్, హాసుగుల్, కుర్ల,ఖతగావ్, శెట్లూర్ లకు పర్యావరణ అనుమతులకు తగు చర్యలకు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ ఇసుక రవాణాపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆర్డీవోలు, ఏడి మైన్స్ కు ఆదేశాలుఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ విక్టర్, సబ్ కలెక్టర్ బాన్స్ వాడ కిరణ్మయి, పి.డి హౌసింగ్ విజయ పాల్ రెడ్డి ,తదితరులు అధికారులు పాల్గొన్నారు.

## మానవత్వానికి మచ్చ తెచ్చిన మాతృమూర్తి



**రఘునాథపల్లి జూలై 16 (అఖండ భూమి న్యూస్):** మానవత్వానికి మచ్చ తెచ్చే విధంగా ఓ మాతృమూర్తి వ్యవహరించడం సంచలనంగా మారింది. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని కిలాసాపురం గ్రామ రోడ్డుపై గుర్తు తెలియని మహిళ పసికందును వదిలేసి వెళ్ళింది. కన్న పేగు బంధాన్ని తెంచుకుంటూ ఓ తల్లి రోడ్డు పక్కన వదిలేసి వెళ్ళిపోయింది. పసిబిడ్డ ఏడుపు విన్న స్థానికులు ఆ పసిబిడ్డకు స్థానం పోసి హక్కును చేర్చుకున్నారు. పరిసర ప్రాంతాలలో ఎంత వెతికినా ఆ బిడ్డ తల్లిదండ్రుల ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. మొక్కుపచ్చలారని పసికందును బహిరంగ ప్రదేశాల్లో వదిలేసిన తల్లిదండ్రులపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం నాడు తెల్లవారుజామున పసిబిడ్డ ఏడుపు వినిపిస్తున్నాడంతో సమీపంలోని స్థానికులు నిద్రలేచి చూశారు. అప్పుడే పుట్టిన మగ శిశువు రోడ్డుపై గుక్కపెట్టి ఏడుస్తున్న పసికందును చూసి స్థానికులు చలించిపోయారు. గ్రామంలోని ఒక వృద్ధురాలు చిన్నారిని చేరదీసి, స్నానం చేయించి కిలాసపురం గ్రామస్తులు పసిబిడ్డ తల్లిదండ్రుల కోసం చుట్టుప్రక్కల ప్రాంతమంతా వెతికిన ఎలాంటి లాభం లేకపోయింది. బిడ్డకు సంబంధించిన వారు ఎవరు కనిపించకపోవడంతో గ్రామ పెద్దలు రఘునాథపల్లి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పసిబిడ్డ తల్లిదండ్రుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. చుట్టుప్రక్కల వర లేక ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ వదిలేశారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పాపని చైల్డ్ వెల్ఫేర్ అధికారులకు పోలీసులు అప్పగించారు. జనగామ ఎం సి హెచ్ లో చేర్పించి చిన్నారికి చికిత్స చేయిస్తున్న వెల్ఫేర్ అధికారులు. ఈ ఘటన రఘునాథపల్లి మండలంతో పాటు సమీప ప్రాంతాలలో పెద్ద చర్చనీయాంశంగా మారింది.....

## మిషన్ భగీరథ పైపు లైన్లు పగిలిన పట్టించుకోని అధికారులు



**బెల్లంపల్లి జూలై 16 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ మందు ఆడాప్రాజెక్టు నుండి అందించే తాగునీరు పలు వార్డులల్లో మిషన్ భగీరథ పైపు పగిలిందని దాన్ని సరి చేయడంలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారనేది,వాస్తవమని,ఈ సందర్భంగా ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుఅంబాల మహేందర్ మాట్లాడుతూ...శనివారం సాయంకాలం వచ్చినవి అప్పటినుండి ఇప్పటివరకు వివిధ వార్డులలో త్రాగడానికి నీరు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.ఇట్టి విషయమై సంబంధిత మునిసిపల్ శాఖ అధికారులను వివరణ కోరగా ఇంకా రెండు రోజులు పడుతుందని సమాధానం చెప్పారన్నారు.అంటే ఆరు రోజుల వరకు నీరు రావు అనేది కరాకండిగా చెప్పడం జరిగినది.మిషన్ భగీరథ అధికారులు తక్షణమే చొరవ తీసుకొని ప్రజలకు త్రాగునీరు సమస్య పరిష్కరించాలని సూచిస్తున్నాము.ఎందుకంటే వర్షాకాలం కాబట్టి వారాల తరబడిన నీరు తాగడం వల్ల వివిధ వ్యాధులకు వార్డ్ ప్రజలు గురవుతున్నారు.దీన్ని దృష్టిలో పెట్టుకొని బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు తక్షణమే మిషన్ భగీరథ అధికారులను, అలాగే మునిసిపల్ అధికారులను అప్రమత్తం చేసి పలు వార్డులలో నీరు వచ్చే విధంగా చొరవ తీసుకోవాల్సిన బాధ్యత నియోజకవర్గం శాసనసభ్యులపై ఉందన్నారు.ఇలాంటి సమస్యలు పునారవృత్తం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ (%ప్రాణ=%) డిమాండ్ చేస్తున్నదన్నారు.లేనిపక్షంలో వార్డ్ ప్రజలతో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేస్తమన్నారు. దీనికి పూర్తిగా సంబంధిత అధికారులు బాధ్యత వహించవలసి ఉంటుందని హెచ్చరించారు...

## కడుపా రాళ్ల గుట్ట

డాక్టర్లే ఆశ్చర్యపోయిన వైనం

ఏకంగా కడుపులో 314 రాళ్ళు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 16 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డిలోని మాతృశ్రీ హాస్పిటల్ లో అరుదైన సర్జరీ జరిగింది. కృష్ణజీవాడి కి చెందిన 65 సంవత్సరాల దత్తుభాయి గత కొంత కాలంగా తీవ్రమైన కడుపునొప్పితో భాదపడుతూ మాతృశ్రీ హాస్పిటల్ కి రావడం జరిగింది. డా, శ్రావణిక రెడ్డి పేషంట్ ను పరీక్షించి స్కానింగ్ చేయడంతో పిత్తాశయం (గాల్ బ్లాడర్) లో రాళ్ళు ఉన్నాయని నిర్ధారించి డా, నాగేశ్వర్ రావు ల్యాప్రోస్కోపిక్ సర్జన్ ఆధ్వర్యంలో సర్జరీ చేయగా ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 300 పై చిలుకు రాళ్లను తొలగించడం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చకు దారి తీసింది.

## కొడుకు అప్పు తీర్చలేదని.. తల్లితో వెట్టి చాకిరి

-మనస్థాపానికి గురై ఆత్మహత్య

-వడ్డీ వ్యాపారి నిర్వాకం

-రాజారాం నగర్ లో ఘటన



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూలై 16 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణంలోని రాజారాం నగర్ లో బుధవారం అమానుషమైన ఘటన చోటుచేసుకుంది. కొడుకు అప్పు తీర్చలేదని శ్రీనివాస్ అనే వడ్డీ వ్యాపారి తల్లి శశికళను తన ఇంట్లో ఉదయం, సాయంత్రం బట్టలు పిండి, బాసన్లు తోమాలని వడ్డీ వ్యాపారి శ్రీనివాస్ హుకుం జారీ చేయడంతో ప్రతిరోజు పనులు చేసేది. చివరికి మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడిందని స్థానికులు, రాజారాం నగర్ కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. కొడుకు సైతం వడ్డీ వ్యాపారి శ్రీనివాస్ టార్చర్ ను భరించలేక ఇల్లు వదిలి పారిపోయాడని స్థానికులు చెబుతున్నారు. వడ్డీ వ్యాపారి శ్రీనివాస్ 10, 20 రూపాయల చొప్పున డబ్బులు వడ్డీలకు ఇస్తాడని, తీసుకున్న డబ్బులు కట్టకపోతే ఇదేవిధంగా బాధిస్తున్నాడని గతంలో పోలీసు వారికి ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. వడ్డీ వ్యాపారం చేస్తూ ప్రాణాలు తీస్తున్న శ్రీనివాస్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు, రాజారాం నగర్ కాలనీవాసులు కోరుతున్నారు.

## తస్మాత్ జాగ్రత్త.. మళ్లీ విజృంభిస్తున్న కరోనా మహమ్మారి!...



**రంగారెడ్డి జూలై 16 (అఖండ భూమి న్యూస్):** యావత్ ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి లక్షలాది మంది ప్రాణాలను బలి తీసుకున్న సంగతి తెలిసిందే. సరైన సమయానికి వ్యాక్సిన్లు అందుబాటులోకి రావడంతో ప్రపంచ దేశాలన్నీ ఊపిరి పీల్చుకున్నాయి. లేకుంటే కోట్లలో ప్రాణ నష్టం జరిగి ఉండేది. కరోనా భయాల నుంచి ఇప్పుడిప్పుడే బయటపడుతున్న వేళ మరోసారి వైరస్ కలకలం సృష్టిస్తోంది. కొవిడ్ విజృంభిస్తున్న తరుణంలో అగ్రరాజ్యం అమెరికా మళ్లీ వణికిపోతోంది. గత కొన్ని రోజులుగా అమెరికాలో కొవిడ్ బారిన పడుతున్నవారి సంఖ్య క్రమంగా పెరిగిపోతోంది. ప్రస్తుతం అగ్రరాజ్యం అమెరికాలో వేసవి సెలవులు కావడంతో ప్రజలు వాటిని ఆస్వాదించేందుకు ప్రయాణాలు చేస్తున్నారు. తీర ప్రాంతాలు, పర్యాటక ప్రదేశాలకు ప్రజలు తరలిపోవడం వల్ల కరోనా మరింత వేగంగా వ్యాపిస్తోందని సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ సీడీసీ వెల్లడించింది. 1000 కిలోల మామిడి పండ్లతో మోదీని బుట్టలో పడేసిన బంగ్లాదేశ్.. పాక్, చైనాలకు షాక్.. భారీగా కేసులు నమోదవుతుండటంతో అమెరికా వైద్య శాఖ అప్రమత్తమైంది. అమెరికాలోని 25 రాష్ట్రాల్లో కరోనా కేసులు ఉన్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఓహియో, ఫ్లోరిడా, కాలిఫోర్నియా, టెక్సాస్ లాంటి రాష్ట్రాల్లో కరోనా కేసుల సంఖ్య అధికంగా ఉందని అధికారులు వెల్లడించారు. సీడీసీ నివేదిక ప్రకారం.. %చీదీ%.1.8.1, స్ట్రాటస్(%శఖీ+%) అనే వేరియంట్లు ప్రస్తుతం అమెరికాలో వేగంగా వ్యాప్తి చెందుతున్నాయి. ఈ కొత్త వేరియంట్ల ప్రభావం వల్ల గొంతు నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, గుండె బరువుగా ఉండటం లాంటి లక్షణాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. వైరస్ వ్యాప్తిని అరికట్టడానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. అనుమానిత లక్షణాలు కనిపిస్తే వెంటనే కరోనా టెస్టులు చేయించుకోవాలని సూచించారు. తద్వారా కరోనా మహమ్మారి వ్యాప్తిని అరికట్టడానికి ఛాన్స్ ఉంటుందని వెల్లడించారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, రద్దీ ప్రదేశాలకు వెళ్లినప్పుడు మాస్కులు ధరించాలని సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు మాస్కులు ధరించాలని కోరారు. సాధ్యమైనంతవరకు భౌతిక దూరాన్ని పాటించాలని పిలుపునిచ్చారు. అగ్రరాజ్యమైన అమెరికాలో ప్రస్తుతం వ్యాపిస్తున్న కరోనా వైరస్ రకం మురుగు నీటిలో అధికంగా ఉంటుందని.. ప్రజలందరూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి ప్రావిణ్య, జిల్లా కలెక్టర్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 16 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి ప్రావిణ్య, జిల్లా కలెక్టర్. గౌతమ్ నగర్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్. ప్రభుత్వ పాఠశాలలో సమర్థులైన ఉపాధ్యాయులు ఉన్నారని, వారు విద్యార్థులకు ప్రాణ్యమైన విద్యను అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. బుధవారం పటాన్చెరు లోని గౌతమ్ నగర్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల హాజరు రిజిస్టర్, స్టోరూమ్ షోరూమ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని ప్రీ ప్రైమరీ విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వం ప్రీ ప్రైమరీ విద్య ద్వారా ఆంగ్ల భాష పై విద్యార్థులకు పట్టువచ్చేలా చర్యలు తీసుకున్నది అన్నారు. ప్రాథమిక దశ నుండి ఆంగ్ల విద్యను బోధించడం ద్వారా కార్పొరేట్ పాఠశాలలవిద్యార్థులతో సమానంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాణించే అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల లోవిద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ



కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజ, పాఠశాల ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు. గౌతమ్ నగర్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్. ప్రభుత్వ పాఠశాలలో సమర్థులైన ఉపాధ్యాయులు ఉన్నారని, వారు విద్యార్థులకు ప్రాణ్యమైన విద్యను అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. బుధవారం పటాన్చెరు లోని గౌతమ్ నగర్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల హాజరు రిజిస్టర్, స్టోరూమ్ షోరూమ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని ప్రీ ప్రైమరీ విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వం ప్రీ ప్రైమరీ విద్య ద్వారా ఆంగ్ల భాష పై విద్యార్థులకు పట్టువచ్చేలా చర్యలు తీసుకున్నది అన్నారు. ప్రాథమిక దశ నుండి ఆంగ్ల విద్యను బోధించడం ద్వారా కార్పొరేట్ పాఠశాలలవిద్యార్థులతో సమానంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాణించే అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల లోవిద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజ, పాఠశాల ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

## న్యాయ అవగాహన సదస్సు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 16 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నేడు జిల్లా పరిషత్ హై స్కూల్, పాల్వంచ లో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ అవగాహన సదస్సులో బాల్య వివాహ నిషేధ చట్టం, పోక్సో చట్టం వంటి ముఖ్యమైన చట్టాల గురించి , ఉచిత న్యాయ సహాయం, ఆర్టికల్ 21, డ్రగ్స్ మరియు పలు అంశాలపై అవగాహన విద్యార్థులకు కల్పించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఏదైనా సమస్యలు ఎదురైనపుడు టోల్ ఫ్రీ నెంబర్ 15100 కి కాల్ చేయొచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో హిమబిందు , ఎంఈఓ శ్రీరామ్ , పి. గోవర్ధన్ రెడ్డి, హెడ్ మాస్టర్, స్వర్ణ లత, సిడబ్ల్యుసి మెంబెర్, మాయ సురేష్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్, మాయ సురేష్, శ్రీనివాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్, మనోహర్ రావు, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది సమీ అల్లాహ్ ఖాన్, సందీప్ , నర్సింహా చారి , మరియు పాఠశాల సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దోపిడి దొంగల చేతుల్లో బలి అయిన జోగిని పల్లి వాసులు



**బాల్కొండ నియోజకవర్గం జూలై 16 (అఖండ భూమి న్యూస్):** కమ్మర్‌పల్లి మండలంలోని కోనాపూర్ గ్రామం సమీపంలో దోపిడి సంఘటన జరిగిందని కమ్మర్పల్లి ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపిన వివరాలు పిర్యాదుదారు కొమ్ము లక్ష్మి నారాయణ %=/శ% జోగినిపల్లి, కోరుట్ల మండలం గారు తన మిత్రుడి జలంధర్ తో కలిసి హార్వెస్టర్ కొనుగోలుకు ?3.5 లక్షల నగదుతో భీంగల్ కి వెళుతున్నారు అమాయకంగా వెళ్తున్న అన్నదమ్ములు ఏ ఆలోచన లేకుండా బైక్ పైన భీంగల్ వైపు వస్తుండగా అడవి ప్రాంతమైన కోనాపూర్ రోడ్ లో ఇద్దరు దుండగులు బైక్ ఆపి కత్తులు చూపించిన ఘటన చోటు చేసుకున్నది కత్తులని చూసి అన్నదమ్ములు ఇద్దరు భయం దూలానికి ప్రాణం గుప్పిట్లో పెట్టుకున్న అన్నదమ్ములు ఇద్దరు ఆ వ్యక్తులు కు ఎంతో బతిమిలాడిన డబ్బులు ఇవ్వకపోతే ప్రాణాలు తీసేస్తామని బెదిరించడం వల్ల ఇద్దరు షాకీ గురయ్యారు ఆ సమయంలో నంబర్ ప్లేట్ లేని స్కూటీపై వచ్చిన ఇద్దరు వ్యక్తులు వారిని అడ్డగించి కత్తులతో బెదిరించి వారి వద్ద నుండి ?3,50,000 నగదు మరియు రెండు మొబైళ్లను దోచుకుని స్కూటీపై అక్కడి నుండి పరారయ్యారు ఆ సమయంలో రోడ్డుపైన ఎవ్వరు కూడా కనిపించలేదు డబ్బులు ఇవ్వకపోతే చంపేస్తామని బెదిరించారు ఏం అనలేక డబ్బులు లాక్కున్నారని చెప్పారు మేము నష్టపోయినమని కమ్మర్ పెల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది కమ్మర్ పెల్లి ఎస్ ఐ వాళ్లతోని దరఖాస్తు తీసుకుని గాలింపు చర్యలు చేసి దొంగలని పట్టుకుంటామని ఫిర్యాదుదారులకు భరోసా ఇచ్చారు కేసు విచారణలో ఉందని కమ్మర్పల్లి ఎస్ ఐ అనిల్ కుమార్ తెలిపారు

## జూలై 31 వ తేది లోపు బంగారు కుటుంబాల దత్తత పూర్తి కావాలి





జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు ప్రతినిధి జూలై 16 (అఖండ భూమి న్యూస్):** జూలై 31 వ తేది లోపు బంగారు కుటుంబాల దత్తత పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో నియోజకవర్గ స్పెషల్ అధికారులు, ఎంపిడిఓలు, డిస్ట్రిక్ట్ విజన్ ప్లాన్ యూనిట్, నియోజకవర్గ విజన్ ప్లాన్ యూనిట్ సభ్యులతో జీరో పావర్టీ పి4 పాలసీ అమలుపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీరో పావర్టీ పి4 పాలసీ అమలు లో భాగంగా జిల్లాలో 64128 బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందన్నారు. గ్రామాలు, వార్డుల్లో ఈ నెల 15 నుండి 25 వ తేదీ వరకు గ్రామసభలను నిర్వహించడం జరుగుతోందని, గ్రామ సభల్లో ఈ బంగారు కుటుంబాల జాబితాను మరోసారి పరిశీలన చేసి, అర్హులైన వారితో తుది జాబితాను తయారు చేయాలన్నారు. ఈ నెల 31వ తేదీ నాటికి తుది జాబితాలో ఉన్న బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడం అంటే ఆర్థికంగా సాయం చేయడం అని అనుకోకూడదని, చదువు, ఉద్యోగం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకునేలా సరైన విధంగా మార్గదర్శనం చేసి ఆ కుటుంబాన్ని అభివృద్ధి చేయడం కూడా ఇందులో భాగం అని కలెక్టర్ తెలిపారు. మార్గదర్శులను గుర్తించేందుకు గ్రామ కమిటీలు వేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామానికి ఒక అధికారిని ఇంచార్జి గా నియమించాలన్నారు..కుటుంబ అవసరాలు, వ్యక్తిగత అవసరాలు, గ్రామ అవసరాలు ఏవైనా తోడ్పాటు అందించవచ్చని, అవసరాలను గుర్తించేందుకు నిర్వహించే సర్వేను జాగ్రత్తగా చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. గ్రామాల్లో స్థితిమంతులు గా ఉన్నవారు, బాగా చదువుకున్న వారు, ఉద్యోగులు, వైద్యులు, గ్రామ పెద్దలు తదితరులను మార్గదర్శకులుగా గుర్తించాలన్నారు.. ఇందుకోసం గ్రామానికి ఒక సచివాలయ సిబ్బందిని ఇంచార్జి గా పెట్టాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు... ఈ అంశం పై ప్రతి రోజు సమీక్షలు నిర్వహించుకోవాలని, సచివాలయ సిబ్బంది తో సమావేశం నిర్వహించుకుని, ఈ కార్యక్రమాన్ని సక్రమంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు.. అలాగే ఆర్డీఓ లు, తహసిల్దార్ లు కూడా ఈ కార్యక్రమం అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు..ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్స్, ఇండస్ట్రీస్, డాక్టర్స్ తదితరులను భాగస్వాములను చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..పేదలకు ఆదుకునే అవకాశం ఉన్న మంచి కార్యక్రమం అని, మానవతా కోణంలో ఆలోచించి అందరూ ఈ కార్యక్రమం లో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తిచేశారు.. సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, పి 4 పాలసీ స్టేట్ కన్సల్టెంట్ స్వర్ష్, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, ఇండస్ట్రీస్ జిఎం జవహర్ బాబు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్ , డిపిఓ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు..

## ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎయిర్పోర్ట్ లో పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేయండి



జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు రూరల్ జూలై 16 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా కర్నూలు ఎయిర్పోర్ట్ లో పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. ఈ నెల 17న నంద్యాల జిల్లా మల్యాల వద్ద హెచ్ఎన్ఎస్ఎస్ నుండి నీటిని విడుదల చేసే కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొననున్న సందర్భంగా తొలుత ముఖ్యమంత్రి కర్నూలు విమానాశ్రయానికి చేరుకోనున్నందున బుధవారం జిల్లా కలెక్టర్ ఎయిర్పోర్ట్ లో ఏర్పాట్లను ఎస్పీ విక్రాంత్ పాటిల్ తో కలిసి పరిశీలించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎయిర్పోర్ట్ లో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఎస్పీ కి సూచించారు. ఎయిర్పోర్ట్ లో సేఫ్ రూమ్ ఏర్పాటు చేయాలని, మెడికల్ టీమ్ కూడా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, అదే విధంగా ఓర్వకల్లు పీహెచ్సి లో కూడా సేఫ్ రూమ్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఎంహెచ్ఓ ను ఆదేశించారు....అగ్నిమాపక వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ అగ్నిమాపక శాఖ అధికారిని ఆదేశించారు.. లాంజ్ లో తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు..ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో భాగంగా రోడ్డు మార్గంలో వెళ్లేందుకు వీలుగా కూడా కాన్వాయ్ లో వాహనాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ డిటిసిని ఆదేశించారు.... రోడ్డు మార్గంలో ఏవైనా మరమ్మతులు ఉంటే చేయించాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు... కార్యక్రమంలో ఎయిర్పోర్ట్ డైరెక్టర్ విద్యా సాగర్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్,ఆర్అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, ఇంచార్జి డిఎమ్హెచ్ ఓ డా.భాస్కర్ రాజు, డిటిసి శాంత కుమారి, అగ్నిమాపక శాఖ అధికారి అవినాష్ జయసింహ, తదితరులు పాల్గొన్నారు..

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559